# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 02-11-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 271 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### కేటీఆర్ సంచలన నిర్ణయం..

హైదరాబాద్,నవంబర్1,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికల తరువాత కుదేలైన బీఆర్ఎస్ పార్టీలో నూతన ఉత్సాహం ఇవ్వటానికి కేటీఆర్ ప్రయత్నిస్తున్నారు. మసకబారుతున్న బిఆర్ఎస్ ప్రభావాన్ని మళ్లీ పునరుద్ధరించడానికి కేటీఆర్ రంగంలోకి దిగబోతున్నారు.

### హైదరాబాద్..ప్రజలు తస్మాత్ జాగ్రత్త..

దేశ రాజధాని ఢిల్లీ వాయు కాలుష్యంతో అల్లాడిపోతోంది. ఇక దీపావళి సందర్భంగా అక్కడ పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. వాయు కాలుష్యం లేదా గాలిలో నాణ్యత మరింత ప్రమాదకర స్థాయిని తాకింది.ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాలను దట్టమైన పొగ కప్పేయడంతో అక్కడి ప్రజలు శ్వాస తీసుకునేందుకు సైతం ఇబ్బంది పడుతున్నారు

# దీన్ని రాజకీయం చేయొద్దు...

## ఎలాంటి అపోహలు సృష్టించవద్దు: బీసీ కమిషన్ చైర్మన్

- ఏ తప్పుడు సమాచారం ఇచ్చినా చర్యలు తప్పవని హెచ్చరిక
- అన్ని కులాల సామాజిక ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని వ్యాఖ్య
- కులగణనలో అన్ని కుల సంఘాలు కీలక పాత్ర పోషించాలన్న చైర్మన్

హైదరాబాద్,నవంబర్1,(నిజం చెపుతాం) కులగణన సర్వే సందర్భంగా కులం పేరును తప్పుగా నమోదు చేయించుకుంటే క్రిమినల్ చర్యలు తప్పవని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ హెచ్చరించారు. కులగణన సందర్భంగా ఏ రకమైన తప్పుడు సమాచారం ఇచ్చినా... తప్పుడు సమాచారం నమోదు చేసుకున్నా చర్యలు తప్పవన్నారు. కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ... కులగణన చాలా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్ని కులాల సామాజిక ఆర్థిక పరిస్థితిని తెలుసుకుంటామన్నారు.దాదాపు 90 వేల ఎన్యుమరేటర్లు కులగణన ప్రక్రియలో పాల్గొంటున్నట్లు చెప్పారు. దీనిని రాజకీయం చేయవద్దని... ఎలాంటి అపోహలు సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు. కులగణనతో బీసీలే కాదు... ఎవరు ఎంతమంది ఉన్నారో లెక్క తేలుతుందని వెల్లడించారు. రిజర్వేషన్‌లో తమను వేరే గ్రూప్‌లకు మార్చాలని పలు కులాలు కోరుతున్నాయని, దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. కేటీఆర్ చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఏమయ్యాయో దేవుడికే తెలియాలన్నారు.జనాభాలో బీసీలు 52 శాతం ఉన్నారని చెప్పుకుంటున్నామని, అది నిరూపించడానికి ఈ సర్వే కీలకమన్నారు. కులగణనతో బీసీలతో పాటు అన్ని కులాల జానాభా లెక్కలు, వారి ఆర్థిక స్థితిగతులు తెలుస్తాయన్నారు. ఒత్తిళ్లకు లొంగకుండా తమ దృష్టికి వచ్చిన అన్ని విషయాలనూ పొందుపరుస్తామన్నారు. కులగణన నేపథ్యంలో అన్ని కుల సంఘాలు కీలక పాత్రను పోషించాలన్నారు.

సర్వే సక్రమంగా జరగాలంటే అందరి సహకారం ఉండాలన్నారు.తమకు న్యాయస్థానాలపై గౌరవం ఉందని, కోర్టులు సూచించినట్లే తాము ముందుకు వెళతామన్నారు. న్యాయనిపుణుల సలహా మేరకు నవంబరు 13 వరకు ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగిస్తామన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో వివిధ రకాల విజ్ఞప్తులు వస్తున్నాయని, ఎప్పుడూ వినపడని కులాల పేర్లు కూడా వస్తున్నాయన్నారు. అనాథలకు ప్రత్యేక రిజర్వేషన్లు ఉండాలనే డిమాండ్లు కూడా వినిపిస్తున్నట్లు చెప్పారు.



## తెలంగాణ సచివాలయ భద్రత బాధ్యతలు స్వీకరించిన టీజీఎస్పీఎఫ్

- సచివాలయానికి 214 మందితో భద్రత
- ఎస్పీఎఫ్ కమాండెంట్ దేవీదాస్ నేతృత్వంలో పూజలు నిర్వహించిన ఎస్పీఎఫ్
- సచివాలయం భద్రతలో మార్పులు చేస్తూ ఇటీవల ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్,నవంబర్1,(నిజం చెపుతాం) సచివాలయం భద్రత బాధ్యతలను తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (టీజీఎస్పీఎఫ్) స్వీకరించింది. తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌కు చెందిన 214 మంది నేడు తెలంగాణ సచివాలయం వద్ద భద్రత విధులను చేపట్టారు. ఎస్పీఎఫ్ కమాండెంట్ దేవీదాస్ నేతృత్వంలో భద్రతా సిబ్బంది ఈరోజు సచివాలయం ఆవరణలో పూజలు చేసి బాధ్యతలను స్వీకరించారు.ఈ క్రమంలో సచివాలయం భద్రతలో మార్పులు చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సచివాలయం గేట్లు, ఇతర ప్రాంతాల్లో సాయుధ గార్డు, లోపల గస్తీ వంటి బాధ్యతలను ప్రభుత్వం టీజీఎస్పీఎఫ్‌కు అప్పగించింది.మొదట సచివాలయానికి ఎస్పీఎఫ్ భద్రతనే ఉండేది. గత ఏడాది ఏప్రిల్‌లో భద్రత నిర్వహణను తెలంగాణ స్పెషల్ పోలీసులకు అప్పగించారు. అయితే సచివాలయం భద్రతను తిరిగి ఎస్పీఎఫ్‌కే అప్పగించాలని గత ఆగస్ట్ 5న ప్రభుత్వానికి డీజీపీ ప్రతిపాదన చేశారు. ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం అంగీకరించింది. దీంతో ఈరోజు ఎస్పీఎఫ్ బాధ్యతలను స్వీకరించింది.

## కార్యకర్తల ఆకాంక్షల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తా

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,నవంబర్1,(నిజం చెపుతాం) భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిన్న సాయంత్రం ఆయన 'ఆస్క్ కేటీఆర్' పేరుతో ఎక్స్ వేదికగా అభిమానులు, నెటిజన్ల ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా ఓ నెటిజన్ ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పారు.ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టేందుకు... పార్టీని బలోపేతం చేసేందుకు ఆయా పార్టీల అధ్యక్షులు పాదయాత్రలు చేస్తున్నారని, మీరెప్పుడు చేస్తారని సదరు నెటిజన్ ప్రశ్నించాడు. ఈ ప్రశ్నకు స్పందించిన కేటీఆర్... పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని కీలక ప్రకటన చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం పాలన ఫ్రమ్ ఢిల్లీ... టూ ఢిల్లీ... ఫర్ ఢిల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. నాలుగేళ్ల తర్వాత కాంగ్రెస్ అధికారం పోవడం ఖాయమన్నారు. అయితే కొత్త ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వం చేసిన నష్టం నుంచి తెరుకొని ముందుకు తీసుకుపోవడం అతిపెద్ద సవాల్‌గా మారుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక ప్రగతి పూర్తిగా పతనమైందని విమర్శించారు.అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం వెనక్కి పోతోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆదాయ వనరుల నుంచి మొదలు వ్యవసాయ రంగం, అన్ని రంగాలు తిరోగమనంలో ఉన్నాయన్నారు. నిరుద్యోగిత పెరిగిందన్నారు. తెలంగాణ నుంచి అనేక కంపెనీలు వెనక్కి వెళ్లిపోతున్నాయని చెప్పారు. ఈ అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రణాళికలు ఉన్నాయో ఎవరికీ తెలియడం లేదన్నారు. కాంగ్రెస్ పాలన వలన జరుగుతున్న నష్టాన్ని పూడ్చడం త్వరగా సాధ్యం కాదన్నారు. చెరువుల సంరక్షణ పేరుతో ప్రభుత్వం పేపర్ మీద గొప్పలు చెబుతున్నప్పటికీ అసలైన ఎజెండా అవినీతి మాత్రమే అని విమర్శించారు. మూసీ బ్యూటిఫికేషన్‌కి తాము వ్యతిరేకం కాదని... లూటిఫికేషన్‌కు మాత్రమే వ్యతిరేకమన్నారు. మూసీ ప్రక్షాళన దేశంలోనే అతిపెద్ది కుంభకోణమవుతుందని జోస్యం చెప్పారు. హైడ్రా కేవలం కొందరిని మాత్రమే లక్ష్యంగా చేసుకొని పని చేస్తుందని విమర్శించారు. ఇప్పటి వరకు ఒక్క పెద్ద బిల్డర్‌ని కూడా హైడ్రా ముట్టుకోలేదన్నారు.



## వైసీపీ నేతలను వెంటాడుతున్న కేసులు

- వైసీపీ నేతలను వెంటాడుతున్న కేసులు
- మేరుగు నాగార్జున తన నుంచి రూ.90 లక్షలు తీసుకున్నాడన్న మహిళ
- ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బు తీసుకున్నాడని ఫిర్యాదు
- డబ్బులు అడిగితే బెదిరిస్తున్నాడని వెల్లడి

విజయవాడ,నవంబర్1,(నిజం చెపుతాం) వైసీపీ నేతలను కేసులు వెంటాడుతున్నాయి. మాజీ మంత్రి మేరుగు నాగార్జునపై ఓ మహిళ తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఉద్యోగం ఇప్పిస్తానని రూ.90 లక్షలు తీసుకుని మోసం చేశారని ఆ మహిళ తన ఫిర్యాదులో ఆరోపించింది. ఆ మహిళ స్వస్థలం విజయవాడ. ఇవాళ ఆమె తాడేపల్లి సీఐ కల్యాణ్ రాజును కలిసి మేరుగు నాగార్జునపై ఫిర్యాదు చేసింది. డబ్బులు ఇవ్వాలని అడిగితే బెదిరించారని వెల్లడించింది. తనకు న్యాయం చేయాలని పోలీసులను కోరింది.



## ముగిసిన రాజ్ పాకాల విచారణ

- చేవెళ్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు వచ్చిన రాజ్ పాకాల
- అక్రమ మద్యం వినియోగం కేసులో విచారించిన పోలీసులు
- మూడు గంటల పాటు ప్రశ్నించిన వైనం

జన్వాడ,నవంబర్1,(నిజం చెపుతాం) జన్వాడ ఫాంహౌస్ కేసులో కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలను ఎక్సైజ్ పోలీసులు నేడు మూడు గంటల పాటు ప్రశ్నించారు. ఆయనపై విచారణ ముగిసింది. ఇవాళ రాజ్ పాకాల రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు వచ్చారు. రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ దశరథ్ సమక్షంలో విచారించారు. అక్రమ మద్యం వినియోగం కేసులో ఏ2గా ఉన్న రాజ్ పాకాలను మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రశ్నించారు. ఇదే కేసులో ఏ3గా ఉన్న నాగేశ్వర్ రెడ్డిని సాయంత్రం 5 గంటల నుంచి ప్రశ్నించారు. విచారణ సందర్భంగా ఇద్దరినీ పోలీసులు పలు ప్రశ్నలు అడిగారు. మద్యం ఎక్కడ కొనుగోలు చేశారు? ఫాంహౌస్ కు ఎలా తీసుకువచ్చారు? ఎక్కడెక్కడికి మద్యం సరఫరా చేశారు? అనే అంశాలపై ప్రశ్నించారు. విచారణ అనంతరం ఎక్సైజ్ పీఎస్ నుంచి వెలుపలికి వచ్చిన రాజ్ పాకాల... మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు.

## తెలంగాణకు కొత్త సీఎం రావడం పక్కా...

### - ఇంకెంతో సమయం లేదు: ఏలేటి మహేశ్వర్ రెడ్డి

- రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పెద్దల అపాయింట్‌మెంట్ దొరకడం లేదన్న బీజేపీ నేత
- ఏడు నెలలుగా రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని విమర్శ
- కేరళ వెళ్లినప్పుడు ప్రియాంకగాంధీని దూరం నుంచి చూసి వచ్చాడని వ్యాఖ్య

హైదరాబాద్,నవంబర్1,(నిజం చెపుతాం) తెలంగాణ బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. త్వరలో తెలంగాణకు కొత్త సీఎం వస్తాడని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పెద్దల అపాయింట్‌మెంట్ దొరకడం లేదన్నారు. ఏడు నెలలుగా రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. కేరళ వెళ్లినప్పుడు కూడా ప్రియాంక గాంధీ ఆయనకు నో చెప్పారన్నారు. ఆమెను దూరం నుంచి చూసి వచ్చాడని ఎద్దేవా చేశారు.మూసీ ప్రాజెక్టు వ్యయాన్ని మూడు రెట్లు పెంచారని ఆరోపించారు. ఇందులో అవినీతి దాగి ఉందన్నారు. ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి ఏకపక్ష ధోరణితో ముందుకు సాగుతున్నారని, దీనిని మంత్రులు అంగీకరించడం లేదన్నారు. వచ్చే జూన్ నుంచి డిసెంబర్ లోపు తెలంగాణలో కొత్త సీఎం రావడం ఖాయమన్నారు. తాను అన్నీ నిశితంగా పరిశీలించాకే మాట్లాడతానని వెల్లడించారు.

## భారీ వర్షంతో తడిసిముద్దయిన హైదరాబాద్ నగరం

హైదరాబాద్,నవంబర్1,(నిజం చెపుతాం) హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. సిటీలోని అనేక కాలనీలు జలమయం అయ్యాయి. రోడ్లపై భారీగా నీరు నిలిచింది. నిజాంపేట్, మేడ్చల్, ఖైరతాబాద్, మలక్ పేట్, మియాపూర్, కొండాపూర్, మూసాపేట్, మెహిదీపట్నం, కేపీహెచ్ బీ కాలనీ, దుండిగల్, కండ్లకోయ, జూబ్లీహిల్స్, కూకట్ పల్లి, చార్మినార్, మల్లంపేట్, బోయిన్ పల్లి, కృష్ణాపూర్, మణికొండ, హైటెక్ సిటీ, బేగంపేట, గండి మైసమ్మ, లింగపల్లి, మాదాపూర్ ప్రాంతాలు భారీ వర్షంతో తడిసి ముద్దయ్యాయి. లింగపల్లి రైల్వే అండర్ పాస్ వద్ద భారీ నీరు నిలవడంతో, ఆ మార్గంలో ట్రాఫిక్ ను ఆపేశారు. గచ్చిబౌలి-లింగపల్లి రూట్లో వచ్చే వాహనాలను నల్లగండ్ల ఫ్లైఓవర్ మీదుగా మళ్లించారు. ఓ చోట ఆర్టీసీ బస్సులోకి నీరు ప్రవేశించడం సోషల్ మీడియాలో ఓ వీడియోలో కనిపించింది.

## ఎంపీ నిధులతో గ్రామానికి స్ట్రీట్ లైట్



మునుగోడు నవంబర్ (నిజం న్యూస్): మునుగోడు మండలం, గుండ్లోరిగూడెం గ్రామంలో శాసనసభ్యులు శ్రీ.కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నిధుల నుండి మంజూరు అయిన రూ.50,000/- విలువ గల 14స్ట్రీట్ లైట్ల ను ఈరోజు వేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈర్ల సత్తయ్య,జంగిలి నాగరాజు, బొల్లం మహేష్,పల్లెబోయిన రమేష్,సింగం నరసింహ, పల్లెబోయిన సైదులు, జంగిలి శ్రీశైలం,సాగర్ల వెంకన్న, బొల్లం నగేష్,కట్టకుంట్ల సాత్విక్, సిరగోని గణేష్, వర్రే లక్ష్మయ్య, కట్టకుంట్ల శేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు...

## తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడిగా నియమితులైన నన్నూరి నర్సిరెడ్డికి మిర్యాలగూడ టీడీపీ నాయకుల ఘన సన్మానం



మిర్యాలగూడ నవంబర్ 1 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడిగా నియమితులైన నన్నూరి నర్సిరెడ్డికి మిర్యాలగూడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు పోగుల సైదులు గౌడ్ మాట్లాడుతూ, "హిందూ ధర్మ పరిరక్షణలో తిరుమల సేవ చేసే అవకాశం పొందిన నర్సిరెడ్డికి మా శుభాకాంక్షలు," అని తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నర్సిరెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.నర్సిరెడ్డి మాట్లాడుతూ, తనను టీటీడీ సభ్యుడిగా ఎంపిక చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలుపుతూ, అభిమానంతో సన్మానం నిర్వహించిన మిర్యాలగూడ టీడీపీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నరసింహులు, రాష్ట్ర అధికార ప్రతినిధి నెల్లూరు దుర్గాప్రసాద్, మిర్యాలగూడ నాయకులు పోగుల సైదులు గౌడ్, భిరావత్ మాన్య నాయక్, కాసుల సత్యం, మహేష్ చౌదరి, షేక్ రసూల్, కట్టా నందరెడ్డి, మామిడి నాగయ్య, వలపట్ల రమేష్, జడ మల్లేష్, షేక్ జానీ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ దేవుడిచ్చిన వరం



మునుగోడు మండలం కిష్టాపురం లో మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కిష్టాపురం గ్రామానికి చెందిన బూజునూరి యాదగిరి రెడ్డి కి ,, రూ,,44000 చెక్కు .మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల పరమేష్, భీమనపల్లి ఎల్లయ్య, వేముల యాదగిరి, మునుకుంట్ల అంజయ్య, మాలుగు శ్రీను, సురిగి రాఘవులు, జాజుల లింగస్వామి, పంతంగి పరమేష్ ,తదితరులు పాల్గొన్నారు...

## మునుగోడులో చలో నల్లగొండ కర పత్రాలు ఆవిష్కరించిన మాలమహానాడు నాయకులు



మునుగోడు నవంబర్ 01 (నిజం న్యూస్): షెడ్యూల్ కులాల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నవంబర్ 3 ఆదివారం రోజు నల్లగొండ చర్లపల్లి బైపాస్ ఎన్ ఆర్ ఎస్ గార్డెన్ లో జరిగే మాల మాల ఉద్యోగుల స్వాభిమాన సభ కర పత్రాలు మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల అధ్యక్షుడు చలిచీమల యాదగిరి ఆధ్వర్యములో మాలమహానాడు నాయకులు ఆవిష్కరణ చేశారు..ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు..ఆదివారం నల్లగొండలో నిర్వహించే సభకు మునుగోడు మండలం నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు..నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లపు బాలశివ రాజు,మండల ప్రధాన కార్యదర్శి భేరి రవీందర్,సీనియర్ నాయకులు రెడ్డిమల్ల యాదగిరి,గుంటుక కృష్ణయ్య,మండల నాయకులు బొల్లు సైదులు,బొల్లు శ్రీను,అన్నిమళ్ళ నాగరాజు, ముచ్చపోతుల శ్రీకాంత్,శిర్గమల్ల రమేష్,దాసరి సాయి కుమార్,బొల్లు పెద్ద శ్రీను,బొల్లు రామలింగయ్య,ఓడిగా కృష్ణయ్య,అద్దంకి అంజయ్య, బొల్లులింగయ్య,,గోలి వెంకన్న,రెడ్డిమల్ల అంజయ్య, నాయకులు పాల్గొన్నారు.

## .పార్థివ దేహానికి నివాళులర్పించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహ...



కాన్స్టెన్సీ ఇంచార్జ్ శుక్రవారం నవంబర్ 1 (నిజం న్యూస్)

సల్లగొండ జిల్లా నిడమనూరు మండల కేంద్రానికి చెందిన అప్పల మారయ్య గౌడ్ తల్లి అప్పల లింగమ్మ స్వర్గస్తురాలైనారు ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తూ స్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించిన వారిలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్షి నరసింహ అప్పల మారయ్య అప్పల ఏడుకొండలు కంచి సైదులు తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి యూనియన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం



మోటకొండూరు: నవం బరు 01(నిజం చెపుతాం)

మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన సిరబోయిన యాదగిరి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మరణించారు. శుక్రవారం రోజు శ్రీలక్ష్మీనరసింహ స్వామి యూనియన్ సభ్యులు అందరూ కలసి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి,మృతుడి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. వారి కుమారులు సిరబోయిన వెంకటే మల్లేష్ యాదవ్, సిరబోయిన నరసింహులు యాదవ్, శ్రీ లక్ష్మీనరసింహ యూనియన్ అధ్యక్షులు బోల్ల వెంకటేష్,గౌరవ అధ్యక్షులు చీరాల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి వంగ అశోక్, సభ్యులు కొక్కల జహంగీర్,బీసా పాండు, చందోజు శ్రీనివాస్ చారి, తాళ్లపల్లి కృష్ణ, వడ్డబోయిన మచ్చగిరి, బొలగాని నవీన్ కుమార్, కొల్లూరి కర్ణాకర్,గడ్డం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గర్జన విజయవంతం చేసేందుకు విస్తృత సన్నాహాలు...మిర్యాలగూడలో బీసీ జేఏసీ నేతల సమావేశం



మిర్యాలగూడ నవంబరు 1(నిజం న్యూస్)

మిర్యాలగూడ: నవంబర్ 3న మిర్యాలగూడలో జరగనున్న బీసీ గర్జన సభను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ ఆహ్వానించింది. శుక్రవారం మధ్యాహ్నం మిర్యాలగూడ జ్యోతిబా పూలే బీసీ భవన్‌లో జేఏసీ నాయకులు తమ్మడ బోయిన అర్జున్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్న భీమోజు నాగార్జున, చారి కోల సైదులు, ముదిరాజ్ దాసరాజు జయరాజు, తిరుమలగిరి అశోక్, మారం శ్రీనివాస్, బంటు సైదులు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశానికి శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, ఆర్.కృష్ణయ్య, నేతి విద్యాసాగర్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, మేకపోతుల నరేందర్ గౌడ్ వంటి ముఖ్య నేతలు హాజరయ్యారు. బీసీ వర్గాల ప్రజలు వెనుకబడిన స్థితిని గుర్తించి, వారి హక్కులను సాధించుకునే నిమిత్తం సమిష్టి శక్తిని పెంపొందించుకోవాలని నేతలు పిలుపునిచ్చారు. బీసీల హక్కులను నిలబెట్టడానికి, ప్రగతికి దోహదపడడానికి ఈ గర్జన ప్రధాన మైలురాయి అవుతుందని వారు అభిప్రాయపడ్డారు.సమావేశంలో జంగిరాల నాగరాజు, నల్లగంతుల నాగభూషణం, రజక కుల సభ్యులు గాదుగోని మహేష్ గౌడ్, గౌడ కుల సభ్యులు పున్న రాములు, పద్మశాలి కుల సభ్యులు, క్రాంతి శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘ సభ్యులు చేగొండి మురళి యాదవ్, ఈశ్వర చారి, చారి సంఘ సభ్యులు, ఆధారపు మురళి, నక్క శేఖర్, కొంకా రేవంత్ కుమార్, బంటు దుర్గయ్య, ముదిరాజు సంఘ సభ్యులు, వడ్డెర కుల సంఘ సభ్యులు, శాతానికుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.బీసీ గర్జనలో భాగస్వామ్యం – బీసీ వర్గాల ఐక్యతకు స్ఫూర్తిదాయక సభగా అవతరించనున్న కార్యక్రమం

## ఐసెట్ కన్వీనర్ కాకతీయ యూనివర్సిటీ కంట్రోలర్ నరసింహా చారి పైన నిరాధారణమైన ఆరోపణలుసరికావు



బీసీ అధికారులపైన కుట్రలు చేస్తే సహించేది లేదు...... లింగంగౌడ్

మిర్యాలగూడ నవంబర్ 1(నిజం న్యూస్)

బీసీ అధికారుల పైన కావాలనే కొందరు కుట్రలు చేస్తున్నారని అలాంటి వాటిని సహించేది లేదని బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ ఐసెట్ కన్వీనర్ మరియు కాకతీయ యూనివర్సిటీ కంట్రోలర్ అయినటువంటి నరసింహచారి పైన కొంతమంది కావాలనే బురదజల్లే ప్రయత్నం చేస్తు అప్రదిష్టపాలు చేయాలనీ చూస్తూన్నారని అన్నారు.ఈ సందర్భంగా ఆయన తప్పుడు ప్రచారాలను ఖండిస్తూ ఉన్నత విద్యా మండలి గారికి వినతి పత్రం సమర్పించారు.ఐసెట్లో ఎలాంటి అవినీతి అక్రమాలు,కుంభకోణాలు జరగకున్నా కావాలనే కొందరు బీసీ అధికారులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు ఇలాంటి విష ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు.గతంలో మరియు ఇప్పుడు ఐసెట్ కు భిన్నంగా ప్రస్తుత కన్వీనర్ ఏమైనా చెల్లింపులు చెస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి గానీ నీతిగా, నిజాయితీగా అతని సర్వీస్ లో ఏలాంటి మచ్చలేకుండా అంకిత భావంతో,నిబద్ధతతో పనిచేస్తున్నటువంటి బీసీలపై తప్పుడు ప్రచారం తగదని అన్నారు.

## మహిళలు, చిన్నారులపై దాడులను నిరసిస్తూ ఐద్వా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




మిర్యాలగూడ నవంబర్ 1 (నిజం న్యూస్)

మిర్యాలగూడ టూ టౌన్ లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో చిన్నారులు మరియు మహిళలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. "చిన్నారులను కాపాడుకుందాం – మహిళలకు రక్షణ కల్పిద్దాం" అనే నినాదంతో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఐద్వా టూ టౌన్ కార్యదర్శి పాడూరు గోవర్ధన మాట్లాడుతూ, దేశంలో మహిళలు మరియు చిన్నారులపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయని ఆమె ఆరోపించారు.ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారులకు మరియు మహిళలకు రక్షణ భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని పాడూరు గోవర్ధన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్ళు జానకి, మాధవి, శైలజ, నిర్మల, రేణుక, శ్రీలత, సుజాత, ఫణి, మార్గవి మరియు శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం - బి ఎల్ ఆర్ సారథ్యం లో



మిర్యాలగూడ నవంబర్ 1(నిజం న్యూస్)

వాడపల్లి గ్రామంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఈరోజు మహా పుణ్యసంవత్సరం స్వాతి నక్షత్రం సందర్భంగా 726 సంవత్సరాల తర్వాత మహా కల్యాణ మహోత్సవం జరుపుకుంది. ఈ విశేషమైంది చేసిన కార్యక్రమానికి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్) గారు సారథ్యం వహించారు, ఆయన సమర్పణతో ఈ విశేషమైన పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి దంపతులు మరియు ఐఏఎస్ అధికారి శరత్ కుమార్ దంపతులు విచ్చేశారు. భక్తుల సమూహంలో ఈ కళ్యాణం ఎంతో భక్తిపూర్వకంగా, అంగరంగ వైభవంగా జరిగింది. నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించబడటంతో భక్తుల హర్షం మిన్నంటింది. స్వామి వారి అనుగ్రహంతో ఈ ప్రత్యేక కార్యక్రమం పుణ్య క్షేత్రంలో ఇంత కాలం తర్వాత తిరిగి జరగడం ఒక అరుదైన ఘట్టం.ఈ సందర్భంగా స్వామి వారి దర్శనానికి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. కార్యక్రమం ముగిసిన అనంతరం భక్తులందరికీ అన్నప్రసాదం వితరణ చేయబడింది. స్వామి వారి ఆలయ విశేషం, ఈ పుణ్య క్షేత్రంలో కలిగిన ఆధ్యాత్మిక శక్తి, దేవస్థానం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది.

ఈ మహోత్సవం ప్రత్యేకత ఏమిటంటే: శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం 726 సంవత్సరాల తర్వాత జరుగుతుండటమే కాకుండా, ఇది భక్తులకే కాకుండా ఈ గ్రామానికి, దేవాలయానికి మరింత సత్కారం అందించినట్లయ్యింది.

## రేపు డిసిసి విస్తృత స్థాయి సమావేశం



పాల్గొననున్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు

–డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్

మిర్యాలగూడ నవంబర్ 1 (నిజం న్యూస్)

నల్లగొండ: లిజిల్లా కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం(02/11/2024) శనివారం ఉదయం 11 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగనణ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకి సంబంధించి ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లా కాంగ్రెస్ కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి గార్లు పాల్గొంటారని తెలిపారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు,డిసిసిబి చైర్మన్, డిసిఎంఎస్ చైర్మన్, కార్పొరేషన్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పిటిసిలు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులంతా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.


## విజయవంతంగా ముగిసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విదేశీ పర్యటన



రాజాపేట,నవంబర్ 1(నిజంచెపుతాం)

విదేశీ పర్యటన ముగించుకుని గురువారం స్వదేశానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంజ నరేష్, నాయకులు పాండవుల భాను ప్రకాష్, బల్ల మహేష్,రేగు సిద్ధులు,గౌటే లక్ష్మణ్ పాల్గొన్నారు.

## సిరివెన్నెల రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ కు ఎంపిక పట్ల హర్షం



మిర్యాలగూడ నవంబర్ 01(నిజం న్యూస్).

మిర్యాలగూడ పట్టణానికి చెందిన సిరి వెన్నెల శాస్త్రీయ నృత్య విభాగంలో జిల్లా స్థాయి కళా ఉత్సవ్ కు ఎంపికై, శుక్రవారం హైదరాబాద్ సిసిఆర్టి క్యాంపస్ లో రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ 2024 పోటీల్లో పాల్గొంటుంది. ఈ సందర్భంలో సిరివెన్నెలకు శిక్షణ అందిస్తున్న డాన్స్ మాస్టర్ రాము మాట్లాడుతూ, చిన్నప్పటి నుండే శాస్త్రీయ నృత్యం పై ఆసక్తి చూపిన సిరి వెన్నెల తన దగ్గర శిక్షణ తీసుకుంటూ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం ఎంతో సంతోషకరమని అన్నారు.సిరివెన్నెల ప్రస్తుతం ఎస్. పి. ఆర్ పాఠశాలలో 9వ తరగతి చదువుతూ, నృత్యం పై తన మక్కువను కొనసాగిస్తూ మరెన్నో అవార్డులు సాధించాలని ఉత్సాహంతో ఉన్నదని చెప్పారు.

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన నమిల కేదారి గౌడ్



రాజాపేట, నవంబర్ 1(నిజంచెపుతాం)

విదేశీ పర్యటన ముగించుకుని గురువారం స్వదేశానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో బీర్ల నివాసంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకుడు నమిల కేదారి గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, పారుపల్లి మాజీ సర్పంచ్ గౌర బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో వైభవంగా గిరిప్రదక్షిణ



యాదగిరిగుట్ట,నవంబర్1(నిజంచెపుతాం)

యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి పురస్కరించుకొని శుక్రవారం గిరి ప్రదక్షణలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ రెవిన్యూ వీరారెడ్డి, దేవస్థాన ఈవో భాస్కరరావు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్ణగిరి ఆలయంలో స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు



భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వచించారు.

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 01(నిజం చెపుతాం)

భువనగిరి మండల పరిధిలోని నమాతుపల్లి గ్రామంలో గల స్వయంభు శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో స్వాతి నక్షత్రం దీపావళి పండుగ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉపాసనకులు బత్తిని రాములు గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం వేకువ జామున 5 గంటలకు స్వాతి నక్షత్రం సందర్భంగా వందల మంది భక్తులతో గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు, అలంకరణ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారి పవన్ కుమార్ శర్మ,పూజారి వెంకటేష్, కంబాలపల్లి ఆంజనేయులు, తిరుమలేష్,శేఖర్, కుమార్ ,శ్రీను,పాక జహంగీర్, నల్లమాసు దానయ్య,దయానంద్, భక్తులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 01(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని స్వర్ణగిరి దేవాలయానికి తెలంగాణగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు శుక్రవారం రోజు ఉదయం స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసినారు. ఈ సందర్భంగా ఆయనకు రాష్ట్ర పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్,స్వర్ణగిరి దేవస్థానం వారు సన్మానం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు,ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరి నరసింహ,మైనార్టీ లీడర్ కరీం భాయ్,సుధాకర్, నరసింహ యాదవ్, నాయిని వెంకటేష్,దర్గా ప్రసాద్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జన గర్జన సభను విజయవంతం చేయండి



ఈనెల మూడవ తేదీన మిర్యాలగూడలో జరగనున్న బీసీ గర్జన సభను జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు

సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 1 నిజం చెపుతా%శీ% న్యూస్

శుక్రవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపల్ కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ బీసీల మధ్య ఐక్యత లేకపోవడం వల్లనే స్వాతంత్రం వచ్చిన ఈ 77 సంవత్సరాల కాలంలో బీసీలలోని అనేక కులాలను ఇంతవరకు పార్లమెంటు మరియు అసెంబ్లీ గడప తాకనివ్వకుండా అగ్రవర్ణాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన . ఈ బీ సీ పేరుతో మన పిల్లల భవిష్యత్తును కూడా నాశనం చేశారని నామినేట్ పోస్టులో కూడా చిప్ప చేతికి ఇచ్చారని అందువల్ల బీసీలు అంతా పోరుబాట పట్టాలని ఆయన కోరారు 8 దశాబ్దాల భారత స్వాతంత్ర చరిత్రలో బీసీ ప్రజల సంక్షేమం ఎవరికీ పట్టని విధంగా ఉందని బీసీలకు రిజర్వేషన్ పెంచడం చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్ బిల్లు లాంటివి ఎవరికి పట్టడం లేదని జనాభాలో 56% బీసీలకు కనీసం50% రాజకీయ రిజర్వేషన్ కల్పించడం ద్వారా వారి అభివృద్ధికి పాటుపడాల్సిన పాలకులు కల్లబొల్లి మాటలు చెబుతున్నాయని అందువల్ల భేషజాలు మరిచిపోయి అన్ని వర్గాల బీసీలు ఐక్యమై మూడో తేదీ జరిగే బీసీ గర్జన విజయవంతం చేయాలని ఆయన కోరారు. సంఘం ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి సుందరయ్య మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా నాయకులు యామిని వీరయ్య సంఘం మండల అధ్యక్షుడు తునికి పాటి మల్లా చారి , యువజన నాయకులు బీసీ నాయకులు తాళ్లూరి రమేష్ తునికి పాటి జగన్నాథ చారి చిలకరాజు శ్రీను కొమ్రరాజు వెంకట్, గౌడ సంఘం జిల్లా నాయకులు బుడిగే చంద్రయ్య బత్తిని శ్రీనివాస్ యర్రమాద శేఖర్, చంద్ర చారి తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజల కోసం పోరాట చరిత్ర కలిగిన ..ఏఐటీయూసీ




తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 1 నిజం చెపుతాం

ఏఐటియుసి పోరాటాల చరిత్ర కలిగిన ఏకైక కార్మిక సంఘం అని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బొంకూరు శ్యాంసుందర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ న్యాయవాది గుగులోత్ రాజారామ్ అన్నారు. ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ దినోత్సవం నేడు తుంగతుర్తి మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం పాయింట్ వద్ద సివిల్ సప్లై హమాలీ యూనియన్ అధ్యక్షులు బొంకూరి ఎల్లయ్య ఏఐటి యుసి జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బొంకూరి శ్యాంసుందర్ జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ న్యాయవాది రాజారామ్ లు మాట్లాడుతూ ఏఐటియుసి వ్యవస్థాపక దినోత్సవం 1920 అక్టోబర్ 31న ఎంపైర్ థియేటర్ బొంబాయిలో లాలా లజపత్ రాయ్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా ప్రారంభమైన సభ లో సుభాష్ చంద్రబోస్, వివి గిరి, సరోజినీ నాయుడు, సిఆర్ దాస్, జవహర్‌లాల్ నెహ్రూ, నాయకులు పాల్గొని ఏఐటీయూసీ స్థాపించుకోవడం జరిగిందన్నారు. నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టడంలో ఈ దేశం నుండి తరిమికొట్టడంలో ఏఐటియుసి కార్మిక సంఘం ముందుండి కార్మికుల ఐక్యం చేసి వీరోచితంగా పోరాడిన చరిత్ర ఏఐటియుసి కి ఉన్నదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్వతంత్ర అనంతరం పని కి తగిన వేతనం ఇవ్వాలని కార్మికుల సంక్షేమ కోసం అనునిత్యం పోరాటాలు ఏకైక కార్మిక సంఘం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు కోట రామస్వామి నాయకులు మల్లెపాక వెంకన్న బొంకురి జిలేందర్ అవిలయ్య మల్లెపాక సుధాకర్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

## ధర్మ యుద్ధ మహాసభను జయప్రదం చేయాలి



– నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ సంఘం ఇంచార్జ్ ప్రసాద్

నేరేడుచర్ల, నవంబర్ 1( నిజం చెపుతాం న్యూస్): ఈనెల 4న నల్లగొండ జరిగే ధర్మ యుద్ధ మహాసభను జయప్రదం చేయాలని హుజూర్నగర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బచ్చలకూరి ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంతర్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగాలను భర్తీ చేయవద్దని డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగా ఆధ్వర్యంలో నిర్వహించే ధర్మయుద్ధ మహాసభతో రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమం మొదలైతుందన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు యడవల్లి అరుణ్, నాయకులు పోతుంగటి మధు, నన్నెపంగు నాగేష్, పల్లెపంగా వెంకన్న, మచ్చ సైదులు, జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

## చెవిటి వెంకన్నను సన్మానించిన యువజన కాంగ్రెస్ నాయకులు



తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 1 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.. తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులుగా నియమితులైన చెవిటి వెంకన్న యాదవ్ శుక్రవారం రోజున దీపావళి పండగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల యువజన అధ్యక్షుడు వీరబోయిన గంగరాజు యాదవ్. తుంగతుర్తి మండల యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లపు వేణు వర్మ.యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగమల్లు. శ్రీను. శ్రవణ్ కుమార్. అనిల్.మధు పాల్గొన్నారు.

## వెండి కిరీటం కోసం రూ.50,116 నగదును అందజేస్తున్న చిత్తలూరి సైదులు



నేరేడుచర్ల, నవంబర్ 1 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల విజయ దుర్గా ఆలయ ఆవరణంలోని లక్ష్మీనారాయణ స్వామి ఉత్సవ మూర్తులకు వెండి కిరీటం కోసం నేరేడుచర్లపట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు శుక్రవారం రూ.50,116ల నగదును ఆలయ కమిటీ సభ్యులకు ఆలయంలో అందజేశారు. కార్యక్రమంలో నాగండ్ల –శ్రీధర్, కొణతం సీతారాంరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి పండుగ వేడుకలు.



గృహాల మధ్యన ఏర్పాటు చేసిన బాణసంచా విక్రయాల దుకాణాల కారణంగా భారీగా ట్రాఫిక్ ఇబ్బందులు

నేరేడుచర్ల, నవంబర్ 1 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండలంలో దీపావళి వేడుకలను గురువారం అత్యంత సాంప్రదాయం సిద్ధంగా, సంతోషంగా జరుపుకోన్నారు. పండగ సందర్భంగా ఆయా గృహాలలో వేద మంత్రాలతో దీపావళి నోములను భక్తి శ్రద్ధలతో నోచుకోన్నారు. మహిళలు గృహాల ముందు దీపాల వెలిగించడంతో గృహాలు, వీధుల మొత్తం కాంతులతో వెలుగొందాయి. దీపావళి వేడుకలను యువతి, యువకులు, పిల్లలు భాణాసంచా పెల్చి ఆనంధోత్సవాలతో నిర్వహించారు.జనవాసాల మధ్యనే బాణాసంచా విక్రయాలు :మిర్యాలగూడ –కోదాడ ప్రధాన రహదారి వెంటనే బాణసంచా విక్రయాల దుకాణాలు ఏర్పాటు చేయడంతో దుకాణాల వద్దకు వచ్చిన ద్విచక్రవాహనాలు మొత్తం రోడ్డు వెంటనే ఆపడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. కొంత మంది విక్రయదారులు ఊరు భయట కాళీ స్థలాల్లో ఏర్పాటు చేయగా మరి కొంత మంది గృహాల మధ్యనే, ప్రధాన రహదారి వెంటనే బాంబుల విక్రయాల దుకాణాలు ఏర్పాటు చేపట్టడంతో పలువురు అధికారుల తీరును విమర్శిస్తున్నారు. కొంత మంది యువత దుకాణాల వద్ద పరిస్థితిని ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా పోస్టులు పెడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదు. అనుకోని పరిస్థితుల్లో –ఏదైన ప్రమాధం సంభవిస్తే పరిస్థితి ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు.

## చెట్టుపై నుంచి పడి నాగరాజు మృతి.



నాగరాజు భౌతిక కాయానికి వాళులర్పించిన సిపిఐ పార్టీ నాయకులు.

నేరేడుచర్ల, నవంబర్ 1 నిజం చెపుతాం న్యూస్ :

ప్రమాదవశాత్తు చింత చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన నేరేడుచర్ల మండలం దిర్శించర్లలో శుక్రవారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దిర్శించర్ల గ్రామానికి చెందిన ఊదర నాగరాజు(41) గ్రామంలోని దుబ్బలమీద ఉన్న చింత చెట్టుకు ఉన్న చింత కాయలు కోయడం కోసం చెట్టుపైకి ఎక్కిన సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారీ క్రిందపడి అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య హైమావతితో పాటు కూతురు మానస, కుమారుడు అనీల్ ఉన్నారు. ప్రమాధవశాత్తు మృతి చెందిన నాగరాజు బౌతికాయన్ని సీపీఐ, బీసీ నాయకులు సందర్శించి పూలమాల వేసి –నివాళులర్పించారు. కార్యక్రమంలో దనుంజయనాయుడు, చిలకరాజు శ్రీను, ఊదర వెంకన్న, కొమ్రరాజు వెంకట్, భరత్ తదితరులు ఉన్నారు.

## గడ్డిపల్లిలో సమస్యలతో సతమతం పట్టించుకోని అధికారులు



గరిడేపల్లి నవంబర్ 1 నిజం చెపుతాం:

గరిడేపల్లి మండలంలోని గడ్డి పల్లి లో సమస్యలతో సతమతం అవుతున్న గ్రామ ప్రజలు పట్టించుకోని అధికారు లు గ్రామములో పంచాయితీ కార్య దర్శి స్పెషల్ ఆఫీసర్ పర్యవేక్షణ లేకపోవడంతో పట్టించుకోకపోవడంతో గ్రామములో సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. ఎస్సీ కాలనీలో రెండవ వార్డులో బోర్ నుండి వాటర్ ట్యాంక్ లోకి నీరు వెళ్లే పైపులైను లీకై నెలలు గడుస్తున్నా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వీధులన్నీ బురదమయమై దోమలు సంచరిస్తున్నాయి వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు వాటర్ ట్యాంకు అతి సమీపములో చెత్తకుండీలోని చెత్తను తీయక దుర్గంధమైన వాసన వెదజల్లుతున్నట్టు గ్రామానికి చెందిన కొంతమంది పౌరులు తన ఆవేదనను వెలిబుచ్చి నారు. సూర్యాపేట నుండి గరిడేపల్లి కి వెళ్లే రహదారి గడ్డిపల్లి బస్టాప్ వద్ద నిత్యం. పైపులైన్ల లీకేజీతో వరదనీటితో నిత్యం వరదరావడంతో గ్రామానికి చెందిన ఒక రిటైర్ ప్రధానోపాధ్యాయిని ఇంటి ముందు పెద్ద మడుగుగా ఏర్పడడం ఆ బజార్ నుండి ప్రజలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడటం జరుగుతుందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే రహదారిపై రోడ్డుకు అడ్డంగా పైపులైను లీకేజీ వద్ద జాతీయ రహదారికి కంప అడ్డం వేయడంతో వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి ద్విచక్ర వాహనదారులు కింద పడిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దోమల నివారణకై హైడ్రోక్లోరిడ్ పిచికారి చేయాలని వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తగు చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు అధికారులను కోరుకుంటున్నారు. పల్లెల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా పలు కార్యక్రమాలు చేపడుతూ ఉంటే అధికారులు నిర్లక్ష్యం ఎందుకని ప్రజలు ఆవేదన చెందుతున్నారు...

# కేంద్ర ప్రభుత్వానికి కార్మికులు తగిన బుద్ధి చెప్పాలి...

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాసరావు...




సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 1 నిజం చెపుతాం న్యూస్

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ మోడీకి తగిన బుద్ధి చెప్పాలని ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఇమాంపేట దగ్గర హెచ్పిసిఎల్ ఆయిల్ ట్యాంకర్, డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ వేడుకలకు ఘనంగా నిర్వహించారు. అనంతరం పతాక ఆవిష్కరణ చేసి ఆయన మాట్లాడుతూ కార్మిక ప్రయోజనాలను కాపాడే 44 చట్టాలను కాలరాస్తూ నాలుగు కోట్ల వివిధ కేటగిరి పేరిట విభజించి కార్మికులకు అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వానికి కార్మికులు తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. నిత్యవసర వస్తువులతో పాటు గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచుతూ ప్రజలపై ధనభారం మోపటం, మత ఉద్రేకాలను రెచ్చగొడుతూ మరల అధికారానికి రావటమే ధ్యేయంగా అడుగులు వేయటం జరుగుతుందని ఈ విధానాలు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 10 కార్మిక ఉద్యోగ సంఘాలు సమ్మె ఆందోళనలు చేపట్టడం జరిగింది అన్నారు. ఈనెల నవంబర్ 26న దేశవ్యాప్తంగా సార్వత్రిక నిరసనకు కార్మిక, రైతు సంఘాలు ఐక్య కార్యాచరణ పిలుపునిచ్చిందని ఈ నేపథ్యంలో యావత్ కార్మిక వర్గం, ఉద్యోగులు "బిజెపి హటావో... దేస్కో బచావో" ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన కార్మికులోకానికి పిలుపునిచ్చారు. ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఏఐటీయూసీ ప్రాంతీయ అధ్యక్షులు దంతాల రాంబాబు, ప్రాంతీయ సలహాదారులు చామల అశోక్ కుమార్, హెచ్పీసీఎల్ సంఘం అధ్యక్షులు బాబా, ఏ ఐ వై ఎఫ్ పట్టణకార్యదర్శి శ్రీకాంత్,హెచ్పీసీఎల్కార్మికసంఘానాయకులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ



గరిడేపల్లి నవంబర్ 1 నిజం చెబుతాం:

పేదలకు ఎప్పుడు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని పి టి పి సి సి ఆర్గనైజింగ్ సెక్రటరీ కటికం ఆశా రమేష్ అన్నారు మండల పరిధిలోని పొనుగోడు గ్రామానికి సీఎం సహాయ నిధి నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కుని పొనుగోడు గ్రామానికి చెందిన షేక్ జునైద్ తండ్రి షేక్ లతీఫ్ పాషా. కి ఉత్తంకుమార్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ టి పి సి సి ఆర్గనైజింగ్ సెక్రటరీ కటికం ఆషా రమేష్ , బత్తిని రాంబాబు, సైదిరెడ్డి, పాషా తదితరులు పాల్గొన్నారు

## కమ్మ వారి కార్తీకమాస ఆహ్వాన వనభోజన మహోత్సవ కరపత్రం ఆవిష్కరణ



కోదాడ, నవంబర్ 01(నిజం చెపుతాం)

కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం కోదాడ కమ్మవారి కార్తీక మాసం వనభోజనం మహోత్సవ ఆహ్వాన కరపత్రం ఆవిష్కరించి. వనభోజనం మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. ఈనెల10 వ తేదీన ద్వారకుంట వెళ్ళు జాతీయ రహదారిలో గల ఇండస్ట్రియల్ పార్కు ఎర్నేని బాబు మామిడి తోటలో కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం వనభోజన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారీ స్థాయిలో జరిగే ఈ వనమహోత్సవానికి నియోజకవర్గ వ్యాప్తంగా కమ్మ సామాజిక వర్గం సోదరులు హాజరుకావాలని కోరారు. వనభోజన మహోత్సవం ఆత్మగౌరవంతో నిర్వహించుకుని సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలుద్దామని పిలుపునిచ్చారు. కోదాడ నియోజకవర్గం తోపాటు మేళ్ళ చెరువు మండలం పరిసర గ్రామాల్లో నివసించే కమ్మ సహోదరులు కూడా హాజరుకావాలని కోరారు. ఈసమావేశంలో కోదాడ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పోటు కోటేశ్వరరావు,చుండూరు వెంకటేశ్వరరావు,నలజాల శ్రీనివాసరావు, కర్రీ సుబ్బారావు,రావెళ్ల కృష్ణారావు,సాతులూరి హనుమంతరావు,వేమూరి విద్యాసాగర్,చావ హరినాథ్, భాగం కోటయ్య, లైటింగ్ ప్రసాద్, గద్దె వెంకటయ్య, చుండూరు ప్రసాద్, పొందూరి రమేష్, గోర్తి దినేష్,ముత్తవరపు రామారావు ,ముత్తవరపు కోటేశ్వరరావు ,నల్లపునేని కృష్ణారావు, దండా వీరభద్రం, సాదనేని అప్పారావు ,ఒక్క వంతుల శ్రీనివాసరావు ,గద్దె రఘు, మల్లెల పుల్లయ్య ,తాళ్లూరి శేషగిరిరావు, చుండూరి విద్యాసాగర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘము -సూర్యాపేట




సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 1 నిజం చెపుతాం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి సూర్యాపేట పట్టణంలో నిర్వహించుచున్న సామాజిక ఆర్థిక,విద్యా ,ఉపాధి,రాజకీయ కుల సమగ్ర కుటుంబ సర్వేకు వొచ్చే ఎన్యుమరేటర్లకు,అధికారులు పూర్తి సమాచారాన్ని అందించి ప్రజలు సహకరించాలి అని మున్సిపల్ కమీషనర్ బోళ్ల శ్రీనివాస్ అన్నారు, శుక్రవారం రోజున పట్టణంలోని ఎస్.వి.డిగ్రీ కళాశాల ఆడిటోరియం లో జరిగిన ఎన్యుమరేటర్ల శిక్షణ, మెటీరియల్ పంపిణి కార్యక్రమంలో మాట్లాడుతు ప్రభుత్వము నిర్వహించే ఈ సర్వేలోమొత్తం56ప్రశ్నలు,75ఉపప్రశ్నలుఉంటాయి అని వాటినిఎన్యుమరేటర్లు మొదటగా వారికీ కేటాయించిన బ్లాక్ ల్లలో ఇండ్ల గణన చేయుట జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్ ద్దార్ ఎండీ.రుక్నొద్దీన్ , యం.ఇ.ఓ.శ్రీనివాస్ గౌడ్ ,ఎంపీఎస్ ఓ సందీప్, మున్సిపల్ ఇ.ఇ యం. కిరణ్,డీలింగ్ అస్సిటెంట్ గోపారపురాజు,మాస్టర్ ట్రేనీస్ శ్రీధర్ రెడ్డి,నర్శిమః రావు,ఉపేందర్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సార గండ్ల శ్రీనివాస్, యమ్. డీ. గౌసుద్దీన్, ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్,ఇండ్ల మనోజ్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి కోల్పోతున్న స్థానిక కార్పెంటర్లు ప్రభుత్వం ఆదుకోవాలి



హుజూర్ నగర్ నవంబర్ 1 నిజం చెపుతాం

శ్రీశ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నూతనంగా ఏర్పడినటువంటి కార్పెంటర్ యూనియన్ మొట్టమొదటి సమావేశం గౌరవాధ్యక్షులైన చేపూరి నరసింహ చారి రాగి శ్రీనివాసచారి అధ్యక్షతన సమావేశంలో జరిగినది ఈ సమావేశంలో కొన్ని తీర్మాలను కార్పెంటర్ యొక్క సమస్యలు ప్రస్తావించడం జరిగింది కార్పెంటర్లకు జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని ఇతర ప్రాంతాలు వచ్చిన కార్పెంటర్లు వలన లోకల్ కార్పెంటర్లకు పని లేక ఇబ్బంది పడుతున్నారు కార్పెంటర్లు కొన్ని తీర్మానాలు చేసుకోవడం జరిగింది ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నూతన ఏర్పడినటువంటి కార్పెంటర్ కి సభ్యత్వం తీసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వం పేద కార్పెంటర్లను ఆదుకోవాలని ఇందిరమ్మ ఇండ్లనుఅర్హులైన కార్పెంటర్లకు ఇవ్వాలని రామస్వామి గుట్ట దగ్గర డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో అర్హులైన పేద కార్పెంటర్ లకు 50 సంవత్సరాల నిండిన ప్రతి కార్పెంటర్ వృత్తిదారునికి పెన్షన్ సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు ఈ కార్యక్రమంలో కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షులు గోధురిబ్రహ్మచారి కార్యనిర్వాక అధ్యక్షుడు పెద్ద సూర్యనారాయణ చారి ప్రధాన కార్యదర్శి దేశ ఉపేంద్ర చారి కోశాధికారి రాగి రాజశేఖర్ దేవాలయ చైర్మన్ తాళ్లూరి హనుమాచారి బంగారు బ్రహ్మచారి శ్రీపాది రంగయ్య చారి నాగాచారి తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల పక్షపాతి ఏఐటీయూసీ



హుజూర్ నగర్ నవంబర్ 1 నిజం చెపుతాం

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్.

31/10/2024 న ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం స్థానిక అనుమాల లింగయ్య భవన్లో కార్మికులు గురువారం నాడు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో ముందుగా ఏఐటీయూసీ పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ దేశంలో స్వాతంత్రం పూర్వమే ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం వారన్నారు. 1920లో ఏర్పడిన ఈ కార్మిక సంఘానికి జవహర్లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, మహా నాయకులు నాయకత్వం వహించారని వారి ఈ సందర్భంగా తెలియజేశారు. నాటి నుండి నేటి వరకు కార్మికుల పక్షాన పార్లమెంటులో,బయట అనేక ఉద్యమాలు నిర్వహించిన ఘనత ఏఐటియుసి ది అనిఅన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సమగ్ర చట్టం చేయటంలో భారతదేశంలో కీలక పాత్ర పోషించిందని వారన్నారు. ఈనెల 10వ తారీఖున కోదాడలో జరిగే బీహార్ వలస కార్మికుల సదస్సును జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు, సివిల్ సప్లై కార్మికులు, అసంఘటిత రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, ఏఐటియుసి ప్రాంతీయ గౌరవాధ్యక్షులు ఇందిరాల వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్, రైతు సంఘం పట్టణ అధ్యక్షులు జక్కుల రమేష్, శ్యామ్ సన్ తదితరులు పాల్గొన్నారు

## ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వేపై శిక్షణ



పెన్ పహాడ్ నవంబర్ 1 నిజం చెపుతాం:

మండల కేంద్రంలోని రైతు వేదికలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఎన్యూమరెటర్లకు, సూపర్వైజర్లకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లాలునాయక్ మాట్లాడుతూ 54 అంశాలతో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, మరియు కుల సర్వే నిర్వహించబడుతుందని తెలిపారు. మండలంలో సర్వే నిర్వహించేందుకు 92 మంది ఎన్యుమరెటర్లు మండల వ్యాప్తంగా ఉన్న 13,100 హౌస్ హోల్డ్స్ లో సర్వే నిర్వహిస్తారని, వారిపై పదిమంది సూపర్ వైజర్లు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ రవి, ఏపిఓ రవి, ఎంపిఓ సంజీవ్, ఏపిఎం అజయ్ నాయక్, ఇరిగేషన్ ఏఈ లింగయ్య, ఆర్డబ్లూఎస్ శ్రీనివాస్, వివిధ విభాగాల నుండి ఎంపిక చేసిన ఎన్యుమరెటర్లు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బూరు గడ్డ దేవాలయంలో గోమాత పూజ



హుజూర్ నగర్ నవంబర్ 1 నిజం చెపుతాం

శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము బూరుగడ్డ లో ప్రతి శుక్రవారం గోపూజ కార్యక్రమం జరుగును, శుక్రవారం సందర్భంగాలి ఉదయం 10 గంటలకు గోపూజ కార్యక్రమం జరిగినది, అనంతరం దేవాలయంలో అత్యంత వైభవంగా భజన కార్యక్రమం జరిగినది, గోపూజ కు సహకరించిన భక్తులు:- ఎస్పీ శ్రీనివాస్ దంపతులు, కీసర దేవేంద్ర చారి దంపతులు, బెల్లంకొండ అంజయ్య దంపతులు, తుడిమల్ల గిరిధర్ దంపతులు, ఈ కార్యక్రమంలో:- ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు:- తిపురిశెట్టి హరీష్, కోల కృష్ణ ప్రసాద్, గంధం అంజయ్య, వేముల నరసింహారావు, పెనుబేల్లి హనుమంతరావు, మెరుగ కవిత, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, మరియు యరగాని గోపాలం, గడ్డం సత్యనారాయణ, యరగాని శివరామకృష్ణ, ఘట్టమనేని గంగాధర్, శ్రీనివాస్, ఎల్లయ్య, ఎలమంచమ్మ, అనసూర్యమ్మ, ఉషారాణి, లక్ష్మి, సక్కుబాయమ్మ, ఉమామహేశ్వరి, అంజలి, అరుణ, కవిత, మరియు ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను పంపిణీ చేసిన మున్సిపల్ వైస్ ఛైర్మన్ కోతి సంపత్ రెడ్డి



హుజూర్ నగర్ నవంబర్ 1 నిజం చెపుతాం

హుజూర్ నగర్ సీతారాం నగర్ 25వ వార్డులో ములకలపల్లి ఉదయ్ తండ్రి రాము కు సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు (14,500 రూపాయలు ) హుజూర్ నగర్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కోతి సంపత్ రెడ్డి, 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సులువ చంద్రశేఖర్ ల చేతుల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి కార్యాలయంలో ఈ రోజు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్య కారణాల వలన హాస్పిటల్లో చూపించుకోని వేలు లక్షల రూపాయలలో బిల్లు అయిన వారికి తక్షణమే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అతి తక్కువ సమయం లో మంజూరు చేయడం జరుగుతుందని, త్వరలో రేషన్ కార్డులు మరియు ఆరోగ్యశ్రీ కార్డులను డిజిటల్ పద్ధతిలో పంపిణీ చేయనున్నామని , ఆరోగ్యశ్రీ కార్డు కూడా ఐదు లక్షల నుండి 10 లక్షల పెంచడం జరిగిందని అవి వెంటనే హాస్పిటల్ లో అమల్లోకి వచ్చాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్దండ వీరారెడ్డి, దగ్గుబాటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తాం...గులాం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ సూర్యపేట పట్టణ కార్యదర్శి



సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 1 నిజం చెపుతా%శీ% న్యూస్

నవంబర్ 1 నుండి ఈ నెల 9 వరకు అమరవీరుల వారోత్సవాలు జరపాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు లెనిన్ నగర్లో అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులర్పిస్తూ అమరుల ఆశయ పూర్తితో ప్రజా ఉద్యమాలను ఉదృతం చేస్తామని అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మతోన్మాదం ఫాసిజం పడిగలెత్తి మైనార్టీలను దళితులను ప్రశ్నించే విప్లవకాలను లేకుండా చేయాలని మోడీ చూస్తున్నాడని అన్నారు నియంత మోడీని అడ్డుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉన్నదని అన్నారు పార్టీ పట్టణ కార్యదర్శి , పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక, సహాయ కార్యదర్శి ఒంటికమ్ము సంతోషి, పిడిఎస్యు నాయకు డు బన్నీ, అంజన్న ఖలీల్ బాజీ జానయ్య కల్పన ఎల్లమ్మ శ్రీరామ్ పద్మ పాల్గొన్నారు

## ప్రముఖ పర్యాటక కేంద్రంగా మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి చేస్తాము



సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 1 నిజం చెపుతా%శీ% న్యూస్

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో మినీ ట్యాంక్ బండ్ ను మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం

సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద బోటింగ్ ను ఆయన పరిశీలించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి మినీ ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలలో ఆయన పర్యటించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం, సిద్దిపేట మాదిరిగా మినీ ట్యాంక్ బండ్ ను అభివృద్ధి చేసి సూర్యాపేట ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని అన్నారు. కోటి రూపాయల వ్యయంతో ఆధునిక క్రూజ్ ఎసి బోట్ ను తీసుకుని వస్తామని అన్నారు. బర్త్ డే పార్టీలకు, కుటుంబం తో సరదాగా గడపడానికి ఎసి క్రూజ్ బోట్ అనుకూలంగా వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు షఫి వుల్లా, వెలుగు వెంకన్న, నామా అరుణ, ఎడ్ల గంగాభవాని, నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్, జ్యోతి కరుణాకర్, బంటు చొక్కయ్య, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, ఫరూక్, రమేష్ నాయుడు, ధర్మా నాయక్, వల్దాస్ దేవేందర్,యాట ఉపేందర్ , పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

నిజం చెపుతాం
Nijam Cheputham తెలుగు దినపత్రిక



## ఆశా వర్కర్లకి ప్రభుత్వ సెలవు దినాలు కల్పించాలి




సిఐటీయు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులు రెడ్డి...

నిజం న్యూస్ బ్యూరో(కడప జిల్లా)నవంబర్ 1: ఆశ వర్కర్లకి కనీస వేతనాలు చెల్లించాలని, రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని సిఐటీయు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కడప నగరంలోని సిఐటీయు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కార్యదర్శి .జి రాజామణి పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ఆశాలపై, సచివాలయం ఉద్యోగుల వేధింపులు అరికట్టాలి అన్నారు. వెల్ నెస్ సెంటర్ నందు ఆశా కార్యకర్తలతో పారిశుద్ధ్య పనులు చేపించడం సబబు కాదన్నారు. ఏఎన్ఎం చేయాల్సిన ఫీల్డ్ విజిట్ సర్వే చేయాల్సి ఉంటే, ఆ పని అంతా ఆశా కార్యకర్తలతో చేయించుకొని తిరిగి వారిపైనే పెత్తనం చెల్లాయిస్తున్నారన్నారు.


## చట్ట వ్యతిరేక పనులు చేస్తే చర్యలు



అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం....

నిజం న్యూస్ బ్యూరో(అల్లూరి జిల్లా)నవంబర్ 1: అరకు ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయంలో గృహ నిర్మాణశాఖ అధికారులతో శుక్రవారం అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే మాస్టర్ రేగం మత్స్యలింగం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న (పిఎం - జన్ మన్ ) గృహాల వివరాలను అడిగి తెలుసుకొని, పనులు వేగవంతంగా చేయించాలని, చట్ట వ్యతిరేక పనులు చేస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులకు హెచ్చరిక జారీ చేసారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం వర్తించేలా కృషీ చెయ్యాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అరకువేలి డివిజన్ (డిఈఈ) వీ.రాజు బాబు, అరకు నియోజకవర్గం పరిధిలో ఆరు మండలాల (ఏఈఈ) లు పాల్గొన్నారు.

## తిరుమలలో శ్రీవారి వస్త్రాలు ఈ-వేలం..



నిజం న్యూస్ బ్యూరో(తిరుపతి జిల్లా)నవంబర్ 1: ఆంధ్రప్రదేశ్ లో తిరుమల తిరుపతి శ్రీవారి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో భక్తులు సమర్పించిన వస్త్రాలను టీటీడీ వేలం వేస్తోంది. నవంబర్ 4వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఆన్లైన్ వేలంలో వీటిని దక్కించు కోవచ్చు. కొత్తవి మరియు ఉపయోగించినవి, పాక్షికంగా దెబ్బతిన్న వస్త్రాలు 358 లాట్లు ఉన్నట్లు టీటీడీ ఒక ప్రకటన లో తెలిపింది. పూర్తి వివరాలకు తిరుపతి లోని టీటీడీ మార్కెట్ కార్యాలయాన్ని లేదా 0877-2264429 నంబరుకు ఫోన్ చేసి లేదా టీటీడీ అధికారిక వెబ్సైట్ ను సంప్రదించాలని తెలిపింది.

## గోల్డ్ ప్రియులకు శుభవార్త.. తగ్గిన బంగారం ధరలు



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)నవంబర్ 1: దేశీయ బులియన్ మార్కెట్లో వరుసగా మూడు రోజుల నుంచి పెరిగిన బంగారం ధరలు ఎట్టకేలకు శుక్రవారం తగ్గాయి. బంగారం ధర తగ్గుముఖం పట్టడంతో బంగారం ప్రియులు బంగారం షాపు లకు పరుగులు తీస్తున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ వంటి ప్రధాన నగరాల్లో 22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) ధర రూ. 700 తగ్గడంతో.. రూ. 73,850 కి చేరింది. అలాగే 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) ధర రూ. 770 తగ్గడంతో.. రూ. 80,560 కి చేరుకుంది. అదేవిధంగా కిలో వెండి ధర రూ. 3,000 తగ్గి.. రూ. 1,06,000 గా కొనసాగుతుంది.

## టీడీపీ సభ్యత్వం వందకు ... ఐదు లక్షల బీమా..!




నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)నవంబర్ 1: ఐదు లక్షల ప్రమాద భీమా తీసుకోవడానికి ఎల్ఐసీ కో.. మరో ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీ కో ఏడాదికి కనీసం నాలుగైదు వేలు చెల్లించాల్సి ఉంటుంది. కానీ రూ. వంద పెట్టి టీడీపీ సభ్యత్వం తీసుకుంటే ఐదు లక్షల ప్రమాద బీమానే కాదు... ఇతర సపోర్టు కూడా ఉంటుంది. టీడీపీ కార్యకర్తలకు మేలు చేసేందుకు చేపట్టిన వినూత్న సపోర్టుతో సభ్యత్వాల సంఖ్య అనూహ్యంగా పెరుగుతోంది. టీడీపీ సభ్యత్వాలు ఓపెన్ చేసిన మూడు రోజుల్లోనే ఐదు లక్షల మందికి పైగా కొత్తగా సభ్యత్వం తీసుకోవడమో.. పునరుద్ధరణ చేసుకోవడమో చేశారు. టీడీపీ సభ్యత్వం ఆషామాషీగా ఉండదు. టీడీపీ సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి మరణించిన రోజే అంత్యక్రియలకు రూ.10 వేలు అందించనున్నారు. దీంతో పాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుంది. ప్రతి రెండేళ్లకు ఓ సారి టీడీపీ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. గెలిచినప్పుడు అందరూ యాక్టివ్ సభ్యత్వాలను తీసుకోవడం ఏ పార్టీలోనైనా ఉంటుంది. కానీ టీడీపీ ఓడిపోయినప్పుడు కూడా ఇలాంటి సభ్యత్వాలు పెరుగుతూ ఉంటాయి. అదే టీడీపీకి ఉన్న బలం అనుకోవచ్చు.

## టీటీడీ పాలకమండలి నియామకం.. పునరాలోచనలో ప్రభుత్వం



నిజం న్యూస్ బ్యూరో(తిరుపతి జిల్లా)నవంబర్ 1: కొత్తగా ఏర్పటయ్యే టీటీడీ పాలకవర్గం నియామకంలో ఒకరు ఇద్దరు సభ్యులపై ఆరోపణల నేపథ్యంలో సర్కార్ పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో కూడా ఆరోపణలు ఉన్న సభ్యుల నియామకంపై సందిగ్ధం చోటు చేసుకుంది. టీటీడీ సభ్యుల నియామక జీవో జారీ చేస్తున్న తరుణంలో ఆరోపణలు రావడంతో ప్రభుత్వం పునఃపరిశీలన చేస్తోంది. టీటీడీ పాలకమండలిపై ప్రభుత్వం ప్రకటన చేసినప్పటి నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో సభ్యులుగా పనిచేసిన వారిని మరలా ఈ ప్రభుత్వంలో సభ్యులుగా నియమించడంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున రచ్చ జరుగుతోంది. శుక్రవారం మధ్యాహ్నం లోపు పున:పరిశీలన పూర్తి అయితే సాయంత్రానికి జీవో విడుదల అయ్యే అవకాశం ఉంది. లేనిపక్షంలో రేపు (శనివారం) జీవో జారీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.24 మందితో టీటీడీ బోర్డు - -

24 మందితో తిరుమల తిరుపతి దేవస్థానం కొత్త పాలకమండలిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మీడియా రంగానికి చెందిన బొల్లినేని రాజగోపాల నాయుడు ను బోర్డు చైర్మన్గా, వివిధ రంగాలకు చెందిన 23 మందిని సభ్యులుగా నియమించింది. వీరిలో ముగ్గురు మహిళలకు అవకాశం కల్పించింది ప్రభుత్వం. అలాగే తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వారికి బోర్డులో స్థానం కల్పించారు. టీటీడీ బోర్డులో ఏపీ తర్వాత తెలంగాణకే అధికార ప్రాధాన్యం ఇచ్చారు.

## గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం



**ఒక మహిళ విషయమై రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణ.. ముగ్గురు మృతి...**

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)నవంబర్ 1: కాకినాడ జిల్లా, గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని శలపాక గ్రామంలో గురువారం రాత్రి 9 గంటల సమయంలో ఒకే సామాజిక వర్గానికి చెందిన ఒక మహిళ విషయమై రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో, ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మగ వ్యక్తులు చనిపోయినారు. ఈ విషయం తెలిసిన వెంటనే కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ (ఐపీఎస్) హుటాహుటిన సంఘటన స్థలమునకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. తదుపరి ఘర్షణలు తలెత్తకుండా, కాకినాడ సర్కిల్ సిబ్బందితో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శ్రీ రఘువీర్ విష్ణు, కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చైతన్య కృష్ణ మరియు కాకినాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది సంఘటన స్థలము వద్దకు చేరి, కేసును ధర్యాప్తు చేస్తూ, బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సింహాచలంలో ఘనంగా దీపావళి వేడుకలు



అప్పన్న తొలి పావంచ వద్ద పూజల్లో పాల్గొన్న గంట్ల...


నిజం న్యూస్ బ్యూరో(విశాఖ జిల్లా)సింహాచలం, నవంబర్ 1: సింహాచలం దేవస్థానం కొండ దిగువన తొలి పావంచ వద్ద దీపావళి వేడుకలు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. స్వామి పాదాల చెంత స్థానిక ప్రజలు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తొలి పావంచ వద్ద దీపాలు వెలిగించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయ సలహా మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు పాల్గొని దీపాలు వెలిగించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ దీపావళి సందర్భంగా ప్రతీ యేటా స్వామి వారి పాదాలు చెంత దీపాలు వెలిగించి వేడుకల్లో పాల్గొని పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. దేశం లో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలనే ఆకాంక్షతో ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉండటంతో పాటు తన కుటుంబ సభ్యులు కూడా సుఖంగా, ఆరోగ్యంగా ఉండాలని దేవునికి పూజలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగానే స్థానిక ప్రజలతో కలిసి బాణాసంచా కాల్చి సందడి చేశారు.

## మరో మైలురాయిని సాధించబోతున్న భారత్




నిజం న్యూస్ బ్యూరో (అమరావతి) నవంబర్ 1: భారత్ సముద్రయాన్ కు చకచకా ఏర్పాట్లు చేస్తోంది. దాదాపు 12 గంటల వ్యవధిలో సముద్రంలో 6,000 మీటర్ల లోతుకు వెళ్లి బయటకు వచ్చేందుకు వీలుగా ఓ ప్రత్యేకమైన డైవింగ్ మెషీన్ ను కూడా సిద్ధం చేసింది. దీనికి మత్స్య-6000 అని పేరు పెట్టింది. ఈ ప్రాజెక్టు విజయ వంతమైతే సముద్ర లోతులనుఅన్వేషించగల సామర్థ్యం ఉన్న అమెరికా, రష్యా, జపాన్, ఫ్రాన్స్, చైనాల క్లబ్ లోకి భారత్ కూడా అడుగు పెడుతుంది.

## ఏపిసిఆర్డిఏ లో ఉద్యోగాలకు నోటిఫికేషన్..




నిజం న్యూస్ బ్యూరో (అమరావతి) నవంబర్ 1: విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ (ఏపీసీఆర్డిఏ)లో %ా% ఒప్పంద ప్రాతిపదికన కింది రిమోట్ సెన్సింగ్ అసిస్టెంట్, ప్లానింగ్ అసిస్టెంట్ తదితర పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థులు నవంబర్ 13, 2024వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 19 పోస్టులను భర్తీ చేయనున్నారు.ఆసక్తి కలిగిన వారు ఆన్లైన్ విధానంలో నవంబర్ 13, 2024వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎలాంటి రాత పరీక్ష ఉండదు. విద్యార్హతలు, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు. ఎంపికైన వారు విజయవాడ, అమరావతిలో పని చేయవలసి ఉంటుంది. ఇతర వివరాలు అధికారిక నోటిఫికేషన్లో సరి చూసుకోవచ్చు.

## ఏపీలో గీత కార్మికులకు 340 మద్యం దుకాణాలు



- - - మంత్రి కొల్లు రవీంద్ర...

నిజం న్యూస్ బ్యూరో(అమరావతి) నవంబర్ 1: ఏపీలో మద్యం ధరల స్థిరీకరణకు త్వరలోనే టెండర్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. డిస్టిలరీ లను టెండర్ కమిటీ సంప్రదించి ధరలు నిర్ణయిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటికేనాణ్యమైన మద్యాన్ని అందుబాటులో తెచ్చామని వివరించారు. మద్యం దుకాణాలను పారదర్శకంగాకేటాయించాలని కోరారు. గీత కార్మికులకు 340 దుకాణాల కేటాయింపునకు త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే నవంబర్ 15లోపు గీత కార్మికులకు మద్యం దుకాణాల కేటాయించ నున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

## అనకాపల్లి జిల్లాలో స్టీల్ ప్లాంట్..?



నిజం న్యూస్ బ్యూరో (అమరావతి)నవంబర్1: ఏపీలో అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి వద్ద ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కు ఆర్సెలార్ మిట్టల్, నిప్పన్ ఆసక్తి కనబరుస్తున్నట్లు సమాచారం. మొదటి దశలో రూ.70వేల కోట్ల పెట్టుబడి పెడతామని ప్రభుత్వానికి ప్రతిపాదన అందించినట్లు తెలుస్తోంది. ప్లాంట్ నిర్మాణానికి 2 వేల ఎకరాలు అవసరమని, 2029 నాటికి ఉత్పత్తిని ప్రారంభిస్తామని పేర్కొన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఇది పూర్తయితే 20 వేల మందికి ఉపాధి లభిస్తుందని అంచనా..!

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరం



౨ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నిజం న్యూస్ బ్యూరో(ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం నవంబర్ 1: ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం ఎనిమిదవ వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో కలిసి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు స్వయంగా అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసాతో నిరుపేదలకు, నిరాశ్రయులకు ఆర్థిక భరోసా చేకూరుతుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాగానే పింఛను మూడు వేల నుండి నాలుగు వేలకు పెంపు చేయడం, పింఛన్లు ప్రతినెల మొదటి తారీకునే అందజేయడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.

## చంద్రబాబు చేతిలో రైతన్న దగా..!



కరువు మండలాల ప్రకటనలో ప్రామాణికత ఏదీ..?

ఉమ్మడి అనంతలో ఖరీఫ్లో పూర్తిగా దెబ్బతిన్న పంటలు

17 మండలాలను కరువు మండలాలుగా ప్రకటిస్తే ఎలా..?

ఖరీఫ్ సీజన్లో 50 రోజులు వానచినుకే లేదు..!

తక్షణం 63 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవాలు తెలుసుకోండి

ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని సీఎం దృష్టికి తీసుకెళ్లండి


వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్...

నిజం న్యూస్ బ్యూరో (అనంతపురం జిల్లా) నవంబర్ 1: ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రైతాంగం, ప్రకృతి చేతిలోనే కాదు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల్లోనూ దగా పడ్డారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. గతంలో వ్యవసాయం దండగ అని చెప్పిన చంద్రబాబు, ఆ తర్వాత తాను మారిన మనిషిని అని ప్రకటించుకున్నారని గుర్తు చేశారు. కానీ చంద్రబాబు మారలేదని, రైతాంగాన్ని ఆదుకునే విషయంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు నెలల నుంచి రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికే వ్యవసాయం క్రమంగా తగ్గుతోందని, చంద్రబాబు నిర్వాకం వల్ల వ్యవసాయాన్ని వదిలిపెట్టే పరిస్థితి దాపురిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో పంటలు సాగు చేసిన ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగం పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని తెలిపారు. ఖరీఫ్లో సరైన సమయంలో వర్షాలు కురవకపోవడంతో పంటలన్నీ దెబ్బతిన్నాయన్నారు. జిల్లాలో వేరుశనగ పంట మాత్రమే కాకుండా ఆముదం, పత్తి, మిర్చి ఇతరత్రా పంటలతో పాటు ఉద్యాన పంటలు కూడా దెబ్బతిన్నాయని తెలిపారు. ప్రజాప్రతినిధులంతా పునరాలోచన చేసుకుని రైతాంగాన్ని ఆదుకునేలా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలన్నారు.

## వెపన్ మిస్ఫైర్ తో గాయపడిన అనంతపురం ఏఆర్ కానిస్టేబుల్?

నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర నవంబర్ 1: అనంతపురం జిల్లాలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ సుబ్బరాజు ప్రమాదవశాత్తు ప్రమాదానికి గురయ్యారు. అనంతపురంలోని కలెక్టర్ ఆఫీస్ లో హెూంగార్డుగా నిధులు నిర్వహిస్తున్న ఆయన వెపన్ క్లీన్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మిస్ఫైర్ అయింది. గతంలో ఆయన గాయపడ్డారు. సిబ్బంది వెంటనే అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## అనంతపురంలో భారీ అగ్ని ప్రమాదం



నిజం చెబుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర నవంబర్ 1 :

అనంతపురం నగరంలో పాతఊరులో గురువారం అర్ధరాత్రి భారీగా అగ్ని ప్రమాదం జరిగింది. రమణా రమేష్ థియేటర్ వద్ద బోయ వీధిలో గోన సంచల గోడౌన్ షాప్ లో ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పివేశారు. అసిస్టెంట్ డిస్టిక్ ఫైర్ కెపి లింగమయ్య అక్కడికి చేరుకొని పరిస్థితి సమీక్షించారు. సుమారు 10 లక్షల ఆస్తి నష్టం వాటినట్లు సమాచారం.

## మెళ్ళూరులో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి



తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)నవంబర్ 1..నిజం చెపుతాం న్యూస్.

బిక్కవోలు మండలం మెళ్ళూరులో పింఛన్ల పంపిణిలో శుక్రవారం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.లబ్ధిదారులకు పింఛన్లు అందజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని అన్నారు. సర్పంచ్ సాయిరాం, టీడీపీ గ్రామ అధ్యక్షుడు చినబాబులు, కూటమి నాయకులు గంగుమళ్ళ .శ్రీనివాస్,పాట్నీడి రాజబాబు, చవ్వాకుల రాందేవ్,ఇందల వీరబాబు,కొక్కిరిమెట్ల నరసింహరాజు,ముమ్మిడి వీర్రాఘవులు .అమజాల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈదుపురం లో సియం చే దీపం 2.0కు శ్రీకారం



నిజం న్యూస్ బ్యూరో(శ్రీకాకుళం జిల్లా)నవంబర్ 1: శ్రీకాకుళం జిల్లా ఈదుపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనలో భాగంగా, ఈదుపురం లో దీపం 2.0 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఒక మహిళ ఇంటికెళ్లి ఉచిత గ్యాస్ సిలిండర్ అందించిన సీఎం చంద్రబాబు నాయుడు, ఉచిత సిలిండర్ ను బిగించి పొయ్యి వెలిగించి తానే స్వయంగా టీ తయారు చేసారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, తదితర నాయకులు ఉన్నారు.

## ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు హత్య



కాకినాడ నవంబర్ 1(నిజం ప్రతినిధి):

వివాహేతర సంబంధం ఆరోపణలతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురిని అతి కిరాతకంగా హత్య చేసిన సంఘటన కాజులూరు మండలం సలపాకలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సలపాకలోని బత్తుల చిన్నయ్య, అతని కుమారుడు రమేష్, సోదరుడు రాజు ముగ్గురిని అదే ప్రాంతానికి చెందిన పొట్లకాయలు నాగేశ్వరరావు, అతని కుమారులు సుబ్రహ్మణ్యం దొరబాబు వినోద్, భార్య బేబీ తో కలిసి ఇనుప రాడ్లతో అతికిరాకంగా తలపై దాడి చేసి హతమార్చారు. మృతుడు చెన్నై మరో సోదరుడు శ్రీను తలపై సైతం బలంగా కొట్టగా తీవ్రంగా గాయాలయ్యాయి. అతని చికిచి నిమిత్తం కాకినాడ జి జి హెచ్ కి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ జిజిహెచ్ మార్చురీకి తరలించారు. శుక్రవారం మారుతిలో మతతహాలకు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. దీనిపై గొల్లపాలెం పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ విక్రాంతపాటేలు కాకినాడ డీఎస్పీ రఘువీర్ విష్ణు కాకినాడ రూరల్ చైతన్య కృష్ణ పరిశీలించి వివరాలు సేకరించారు. నిందితుల ఐదుగురిని పోలీసులు అదుపులో తీసుకుని విచారిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని మృతుని కుటుంబ సభ్యులు జిహెచ్ మార్చురీ వద్ద కన్నీరు మునిరయ్యారు. నిందితులే మృతులకు ఫోన్ చేసి మీ కుటుంబ సభ్యులు గొడవ పడుతున్నారు అని చెప్పి సంఘటనా స్థలానికి పిలిపించి హత మార్చారు.

## దీపం-2 పథకం ప్రతి మహిళల జీవితాల్లో గుర్తుండిపోతుంది



కాకినాడ, నవంబర్ 1(నిజం ప్రతినిధి)

దీపం-2 పథకం ప్రతి మహిళల జీవితాల్లో గుర్తుండిపోయే మంచి సందర్భమని అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు.

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ 6లో భాగంగా సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి దీపం-2 జిల్లా స్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమం జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కాకినాడ పట్టణం సూర్యకళా మందిరంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ రూరల్, కాకినాడ పట్టణం, ప్రత్తిపాడు శాసనసభ్యులు పంతం నానాజీ, వనమాడి కొండబాబు, వరుపుల సత్యప్రభ, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్లు తుమ్మల పద్మజ లక్ష్మి, కదలి ఈశ్వరీ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై దీపావళి కానుకగా ప్రభుత్వం అందిస్తున్న దీపం-2 పథకం మహిళా లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు.

## ప్రజలంతా ఐక్యమత్యంతో ఉండి దేశ అభివృద్ధికి పాటుపడాలి



కాకినాడ నవంబర్ 1 (నిజం ప్రతినిధి):

ప్రజలందరూ ఐక్యమత్యాన్ని పాటించి దేశం మరింత అభివృద్ధి చెంది ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచేలా అందరూ పాటుపడాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కోర్టు హాలులో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా , డిఆర్ఓ జె.వెంకట్రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో మహోన్నత వ్యక్తి అని, ఆయన అడుగుజాడల్లో మనమందరం నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె .వెంకటరావు, కలెక్టరేట్ ఏ వో రామ్మోహన్ రావు, వివిధ సెక్షన్ ల సూపరిండెంట్ లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయండి: కర్నాకుల



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)నవంబర్ 1 : భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమర వీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను ఎత్తిపడుతూ ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్ టి యు, పిడిఎస్యు (వి), పి ఓ డబ్ల్యు (స్త్రీ విముక్తి) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జరుగు అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయాలని ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రం జగ్గంపేట శివారు రంగవల్లి నగర్ లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించి, అనంతరం అమరవీరుల సంస్మరణ ప్రారంభ సభను నిర్వహించారు. ఈ సభకు ఏపీ ఆర్ఎస్ఎస్ జిల్లా నాయకులు మడికి సత్యం అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్టియు, పిడిఎస్యు (వి), పి ఓ డబ్ల్యు (స్త్రీ విముక్తి) ప్రజా సంఘాలు శ్రేణులు, ప్రజలు పాల్గోన్నారు.

## "దీపం పథకం - 2" పంపిణీ ప్రారంభించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



తూర్పుగోదావరి జిల్లా(అనపర్తి)నవంబర్ 1..నిజం చెపుతాం న్యూస్..

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలో సూపర్ సిక్స్ లో భాగంగా సంవత్సరానికి పేదలకు 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకాన్ని అనపర్తి కళావేదికలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ...ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారని..ఇప్పటికే అనేక పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేసిందని త్వరలోనే మిగిలిన అన్ని పథకాలు కూడా అమలు చేస్తామన్నారు. దీపం -2 పథకం ద్వారా అనపర్తి నియోజకవర్గం లో సుమారు 22 వేల మంది పేదలకు లబ్ధి చేకూరినందుని, ఈ పథకం ద్వారా ఒక సంవత్సరానికి ఐదు కోట్ల 50 లక్షలు మేర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు, లబ్ధిదారులైన మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

## జాయినింగ్ ఆర్డర్స్ అందజేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి



తూర్పుగోదావరి జిల్లా(అనపర్తి)నవంబర్ 1..నిజం చెపుతాం న్యూస్..

అనపర్తి కళావేదిక వద్ద నూతనంగా భర్తీ చేయబడినఅంగన్వాడీ కార్యకర్తలు, అంగన్వాడీ సహాయకులకు జాయినింగ్ ఆర్డర్స్ ను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విధి నిర్వహణలో అంకితభావంతో, పారదర్శకతతో వ్యవహరించాలని సూచించారు. సమర్థత, సహనం కలిగి ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు నమోదు సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (పెదపూడి)నవంబర్ 1..నిజం చెపుతాం న్యూస్..

పెదపూడి మండలం పెద్దాడలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యంలో ఓటు శక్తివంతమైన ఆయుధమని, అర్హులందరూ ఎమ్మెల్సీ ఎలక్షన్ కి ఓటర్లుగా నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు.కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నేడు ట్రైన్డ్ నర్సులకు సదస్సు



కాకినాడ, నవంబర్ 1 (నిజం ప్రతినిధి)

ట్రైన్డ్ నర్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో కాకినాడలో శనివారం నర్సులకు సదస్సులు నిర్వహించినట్లు సంఘ కార్యదర్శి సునీత శుక్రవారం తెలిపారు. శుక్రవారం కాకినాడ ఫాబిన్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఈ సదస్సు దోహద తుపడుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నర్సింగ్ వృత్తిలో వస్తున్న మార్పులు సాంకేతికత కొత్త వ్యాధులు తదితరు వాటిపై ఈ సదస్సులో చర్చిస్తామన్నారు. ఈ సదస్సుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ ప్రభుత్వ నర్సులతో పాటు నర్సింగ్ విద్యార్థులు సుమారు 2000 మంది పైగా హాజరవుతున్నారు. అనంతరం సాంబశివ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైన్ నర్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షురాలు సి ఆర్ షంషీర అడ్వైజర్ సత్యవల్లి,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఝాన్సీ లక్ష్మీబాయి, డి.ఉష, పద్మావతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు 6వ తేదీలోగా ఓటర్లుగా నమోదు చేసుకోండి



-ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాసరావు

ఏలూరు నవంబర్ 1( నిజం పత్రిక ప్రతినిధి )ఏలూరు ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో...పనిచేస్తున్న ఉద్యోగలందరితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, తూర్పుగోదావరి జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన గ్రాడ్యుయేట్ ఓటర్లు గా నమోదు కార్యక్రమాన్ని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చోటగిరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ చేసిన ప్రతి ఉద్యోగి, జిల్లా లో ఉన్న ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా ఈ నెల 6 వ తేది లోపు ఫారం 18 ని పూర్తి చేసి తహసీల్దార్ కార్యాలయంలో గానీ, ఆన్లైన్లో గానీ ఓటరు గా నమోదు చేసుకోవచ్చని పిలుపునిచ్చారు.

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం )నవంబర్ 1..నిజం చెపుతాం న్యూస్.

రామచంద్రపురం కే.ఎస్.ఆర్ నగర్ 20వ వార్డులో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గారు లబ్దిదారులకు పెన్షన్లు అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే గౌతమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాయుడు, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు జె.విజయలక్ష్మి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పెద్దాడ లో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(పెదపూడి)నవంబర్ 1..నిజం చెపుతాం న్యూస్..

పెదపూడి మండలం పెద్దాడలో "ఎన్టీఆర్ భరోసా" సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఎమ్మెల్యే పెన్షన్లు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ..... సంక్షోభంలోనూ సంక్షేమం అందజేస్తూ, అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మహా సంప్రోక్షణ పనులు పరిశీలించిన వాసంశెట్టి సత్యం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)నవంబర్ 1..నిజం చెపుతాం న్యూస్..

రామచంద్రపురం పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత అగస్తేశ్వర స్వామి వారి విగ్రహం జీర్ణోద్ధారణ కార్యక్రమం పనులు పరిపూర్తయినట్లు ఆలయ సిబ్బంది తెలిపారు. శనివారం ఉదయం జరిగే మహా సంప్రోక్షణ కార్యక్రమములో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొంటారని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి సుభాష్ తండ్రి,వాసంశెట్టి సత్యం, చెరుకుపల్లి గణేష్ శర్మతో ఆలయాన్ని దర్శించి పనులు పరిశీలించారు.కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దీపం పథకం పంపిణీ ప్రారంభించిన గూడూరు ఎరిక్షన్ బాబు



నిజం న్యూస్నవంబర్.1 ( ఎర్రగొండపాలెం ప్రతినిధి )

ప్రకాశం జిల్లా . ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో సూపర్ సిక్స్ లో భాగంగా సంవత్సరానికి పేదలకు 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకాన్ని ఎర్రగొండపాలెంలో. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఏరీక్షణ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఏరిక్షణ బాబు . మీడియాతో మాట్లాడుతూ.ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారని..ఇప్పటికే అనేక పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేసిందని త్వరలోనే మిగిలిన అన్ని పథకాలు కూడా అమలు చేస్తామన్నారు. దీపం -2 పథకం ద్వారా . ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో. ఐదు మండలాల్లో వేల మంది పేదలకు లబ్ధి చేకూరినందుని, ఈ పథకం ద్వారా ఒక సంవత్సరానికి.కోట్ల మేర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గం కూటమి నాయకులు, లబ్ధిదారులైన మహిళలు, ఎర్రగొండపాలెం మండల డిప్యూటీ తాసిల్దారు నల్లగాటి మల్లికార్జున్ నాయుడు అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీ లకు ఎంపికైన "గురుకుల విద్యార్థిని"




పార్వతీపురం, నవంబరు 1 (నిజం చెపుతాం ప్రతినిధి) : డా? బి.ఆర్. అంబేద్కర్ గురుకులం, పాఠశాల మరియు కళాశాల . కొమరాడ (మండలం) పార్వతీపురం మన్యం జిల్లా నందు, 8 వ తరగతి చదువుచున్న కె. భవ్యశ్రీ విద్యార్థికి, సాంఘిక సంక్షేమ గురుకుల లా విద్యాసంస్థ నిర్వహించిన జోనల్ లెవెల్ ఫ్యూచర్ ఆన్ పోటీలలో "గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు " అను అంశంకై ద్వితీయ బహుమతిని గెలుచు కొని రాష్ట్ర స్థాయి కి ఎంపిక కాబడినది. విద్యార్థినికి ఆ సంస్థ జిల్లా సమన్వయకర్త టి. య్. ఫ్లోరెన్స్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ పద్మాపతి , వైస్ ప్రిన్సిపాల్ రజిని , ప్రాజెక్ట్ తయారు చేయించిన సోషల్ టీచర్ ఎస్. ఎం. లత మరియు పాఠశాల సిబ్బంది అభినందనలు తెలియ జేసారు.

## అమల్లోకి మరో హామీ దీపం పథకం

నియోజకవర్గంలో దీపం పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతీపురం, నవంబర్ 1 : ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అర్హులు అయిన పేద కుటుంబాలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా అందజేయుటకు అక్టోబర్ 31 నుండి శ్రీ కారం చట్టిందని చెప్పారు. నాలుగు నెలలకు ఒకసారి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ సిలిండర్లు ఏప్రిల్ నుండి జూలై వరకు, ఆగస్ట్ నుండి నవంబర్ వరకు, డిసెంబర్ నుండి మార్చి వరకు పంపిణీ జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఆర్ధికంగా మేలు చేయుటకు ఉద్దేశించిన ఈ పథకం లబ్దిదారులు వినియోగించుకోవాలని కోరారు. దీపం-2 పథకంలో గల లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం నుండి రు 10.80 పైసలు, రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.816.70 పైసలు సిలిండర్ విడిపించిన సమయం నుండి 48 గంటలలో వారి బ్యాంకు ఖాతాకు జమ చేయబడుతుందని ఆయన చెప్పారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## సర్వేను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



తంగళ్లపల్లి, నవంబర్ 1, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం తాడూర్, బద్దెనపల్లిలో కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎన్యూమరేటర్ బ్లాక్ చేపడుతున్న సర్వేను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సర్వేలో భాగంగా జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, తహసిల్దార్ జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వెంటనే చేపట్టాలి

**- ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్:**



తంగళ్లపల్లి, నవంబర్ 1, (నిజం చెవుతాం)తంగళ్ళపల్లి మండలంలో వెంటనే వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలని ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్ అన్నారు. ఇప్పటి వరకు గండిలచ్చ పేట, ఓబులాపూర్ పలు గ్రామాలలో సెంటర్లు ఓపెన్ అయి కూడా కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేపట్ట లేదనని, రైతు ప్రభుత్వం అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ధాన్యం తూకం వేయకుండా రైతులను మోసం చేస్తుందనని, ఇప్పటికే సగంకు పైగా దళారులకు తక్కువ రేటుకు రైతులంతా రైస్ మిల్లులోకి ధాన్యమును అమ్మేశారని అన్నారు.

## రక్త దానం చేసిన వాత్సల్య ఫౌండేషన్ ఇంచార్జ్ ఆడెపు నవీన్




రాజన్న సిరిసిల్ల, నవంబర్ 1, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా సివిల్ హాస్పిటల్ లో నూకలమర్రి గ్రామం కావ్య ప్రెగ్నెన్సీ మహిళకు ఎమర్జెన్సీగా (బి) నెగిటివ్ బ్లడ్ అవసరం ఉండగా, వారి కుటుంబ సభ్యులు వాత్సల్య బ్లడ్ ఫౌండేషన్ను సంప్రదించారు. వెంటనే వాత్సల్య ఫౌండేషన్ (ఇంచార్జ్) ఆడెపు నవీన్. (సిరిసిల్ల సుందరయ్య నగర్) తనే నేరుగా సివిల్ హాస్పిటల్ కి వెళ్లి బి నెగిటివ్ రక్త దానం చేశారు. ఈ రక్త దాన కార్యక్రమం సందర్భంగా వాత్సల్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆకారపు సుధాకర్ మాట్లాడుతూ, మన వాత్సల్య ఫౌండేషన్కు మొదటి పునాది రాయిగా (ఒక పిల్లర్ గా) నా మిత్రుడు ఆడెపు నవీన్ నిలిచారు. తనది బి నెగిటివ్. అత్యంత రేర్ గ్రూప్ గా ఉంటది అయినా ఆపద సమయంలో ముందుంటాడని, మన ఫౌండేషన్ లో ఉన్న బ్లడ్ డోనర్స్ అత్యవసర సమయంలో ఉచితంగా అనే రక్తదానం చేస్తారని, రక్తదానం చేసిన తర్వాత రక్తదాతకు పండ్లు లేదా జ్యూస్ లు ఇవ్వాలని, దూర ప్రాంతాల నుండి వచ్చి రక్తదానం చేసిన వారికి దారి ఖర్చుకు ఇవ్వాలని, దయచేసి ఇది అందరూ గమనించగలరని అన్నారు. రక్తదాత నవీన్ కు పేషెంట్ బంధుమిత్రులు, వాత్సల్య ఫౌండేషన్ తరపున అభినందనలు తెలిపారు.

## జాగృతి దీపావళి ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన బండి సంజయ్



ఇల్లంతకుంట నవంబర్ 1(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండల కేంద్రంలో పర్యటించిన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా జాగృతి వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచిక ఆవిష్కరణ చేయడం జరిగింది. జాగృతి వారపత్రిక జాతీయ భావాలతో హిందూ ధర్మం యొక్క విశిష్టత తో పాటు,జాతి ఐక్యత కోసం నిరంతరం వార్తలను ప్రచురించే వార పత్రిక. ఈ దీపావళి సంచిక మన భారత దేశంలోని అనేక దేవాలయాల విశిష్టతను తెలిపే 250 పేజీల గల ప్రత్యేక సంచిక మన దేశం యొక్క విశిష్టతతో పాటు సాంస్కృతిక,వారసత్వ, సైన్స్ కు సంబంధించిన అనేక దేవాలయాల సమాచార ఇందులో పొందుపరచడం జరిగింది.ఈ సంచికను ఇల్లంతకుంటలో ఆవిష్కరణ చేయడం చాలా సంతోషకరమన్నారు బండి సంజయ్. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఖండ జాగృతి పాఠకులు తాటి పెల్లి మహేష్, కాసుపాక కిషన్ వివిధ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మా నాయకుల పై అనుచిత వాక్యాలు చేస్తే సహించేది లేదు



ఇల్లంతకుంట నవంబర్ 1(నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వైశ్య భవనంలో మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.గత రెండు రోజుల క్రితం బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల వెంకట్ లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో మచ్చ రాజేశం మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలలో అభివృద్ధి చేశామంటూ మా నాయకుడైన కవ్వంపెల్లి సత్యనారాయణ పై దుర్మార్గపు ఆలోచనలతో అనేక అబండాలు వేస్తూ పబ్బం గడుపుతున్నారు.10 నెలల కాలంలో అభివృద్ధి చేయలేదంటు మా నాయకునిపై అవాకులు చెవాకులు చేస్తున్నారు.మీరు దళితులకు సముచిత స్థానం కల్పించాం అని చెప్పి ఎక్కడ కూడా వారిని ఆదుకున్న పాపనపోలేదు.ఇటీవల పత్రిక సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడిన తీరును ఖండిస్తూ మా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకటి ని విమర్శలు చేసే ముందు ఆలోచన చేయు అని ప్రశ్నించారు.జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు బదుగు లింగం మాట్లాడుతూ మండలంలోని ఎక్కడ కూడా అభివృద్ధి పనులు చేసిన పాపాన లేదు.అదేవిధంగా డబుల్ బెడ్ రూం నిర్మించిన దాంట్లో ఏ ఒక్క పేద దళితునికి ఇచ్చిన ఇవ్వకుండా అడ్డుపడిన మీరు మాపై నిందలు వేయడం సిగ్గు చేటని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్ షాప్ సిండికేట్ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి



టేకులపల్లి నవంబర్ 1 (నిజం చెపుతాం న్యూస్): ఎమ్మార్పీ రేటును అధిగమించి అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న వైన్ షాప్ సిండికేట్ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి లక్పతి నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సిండికేట్ దారుల దోపిడి మాత్రం ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలోని మండలాలలో మద్యం అమ్మకాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు కొనసాగుతున్నాయని, వైన్ షాపుల గోడౌన్ లో క్రయవిక్రయాలు జరగకూడదు అనే నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని తూట్లు పోడుస్తూ గోడౌన్ లోనే క్రయవిక్రయాలు జరుపుతున్నారని అన్నారు. సిండికేట్ వ్యవస్థ ఎమ్మార్పీ ధరలను అధిగమిస్తూ ఒక్కొక్క కోటర్ , బీర్ బాటిల్ పై సుమారు 50 నుండి 60 రూపాయల వరకు అదనంగా మద్యం ప్రియుల నుండి వసూలు చేస్తున్నారనీ అన్నారు. మద్యం అధిక ధరలకు విక్రయించడం వల్ల గిరిజన ఆదివాసి దళిత కూలీ నాలి వ్యవసాయ కార్మిక ఇతర సామాజిక వర్గాలప్రజలపై అధిక భారం పడుతుందని అన్నారు. ఇప్పటికైనా వైన్ షాపుల సిండికేట్ వ్యవస్థ లేకుండా చేసి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వైన్స్ షాపులలో ఎమ్మార్పీ ధరలకే ప్రజలకు మద్యాన్ని చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రతి వైన్ షాపులలో అన్ని రకాల మద్యాన్ని అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. లేని యెడల సేవాలాల్ సేన ఆధ్వర్యంలో త్వరలోనే ఇల్లందు ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముట్టడిస్తామని, హెచ్చరించారు.

## ధరణి ద్వారా అక్రమాలకు పాల్పడిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**- టిఆర్ఎస్ (డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ**



భద్రాచలం నవంబర్ 1 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ధరణి పోర్టల్ ద్వారా అక్రమాలకు పాల్పడి భూములను కొట్టేసిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ ( డి) వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ డిమాండ్ చేశారుభూలావాదేవీలు జరిపిన వారిపై ఇంటర్నల్ ఎంక్వయిరీ వేయాలి. ఎవరికి ఎక్కడెక్కడ ఎన్ని ఎకరాలు ఉన్నాయి అనే వివరాలు సేకరించాలి.ఆ భూములు వారికి ఎలా వచ్చాయి అంతకుముందు ఆ భూములు ఎవరి పేరు మీద ఉన్నాయిలావాదేవీలన్నీ సక్రమంగానే జరిగాయా లేక ధరణి పోర్టల్ లో ఒక్క క్లిక్ తో తమ పేరు నమోదు చేసుకున్నారా కబ్జాలు చేశారాబెదిరించిరాయించుకున్నారా తప్పుడు పత్రాలు సృష్టించిన మోదు చేయించుకున్నారా అనే కోణంలో దర్యాప్తు జరగాలి350 ఎకరాలు కొల్లగొట్టినట్లు తెలుస్తుంది. వీటి విలువ మార్కెట్లో 7 వేల కోట్ల పైనే ఉంటుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఉమ్మడి నల్లగొండ జిల్లా, మహబూబ్ నగర్, రంగారెడ్డి, వరంగల్ జిల్లాలకు చెందిన ప్రముఖులు ఉన్నట్లుగా తెలుస్తుంది. వీరు ఎక్కువగా మేడ్చల్, మల్కాజ్గిరి, రంగారెడ్డి, సంగారెడ్డిలలో భూములు కొన్నట్లుగా తెలుస్తుంది. ఈ భూములు ఎకరాకు 15 కోట్ల నుండి 30 కోట్లు పలికే ప్రాంతాలలో ఉన్నట్లుగా తెలుస్తుంది. కావున వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లుగా టిఆర్ఎస్ ( డి) వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.

## ఖమ్మం లో ఈ నెల 17 న జరిగే మాల ఉద్యోగుల, మాల ఉపకులాల సభను జయప్రదం చేయండి

**- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ ,కో కన్వీనర్ అల్లాడి పౌలరాజ్ దామళ్ల సత్యం.**

**- మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి.**



భద్రాచలం నవంబర్ 1 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణ అధ్యక్షులు దేగల శివ అధ్వర్యంలో భద్రాచలం ఆదర్శనగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా కన్వీనర్ కో కన్వీనర్ ,అల్లాడి పౌలరాజ్ ,సత్యం మట్లడుతూ నవంబర్ 17 న ఆదివారం ఖమ్మం లో మాల ఉద్యోగుల, మాల ఉపకులాల, రిటైర్డ్ , కాంట్రాక్టు %ం% అవుట్సోర్సింగ్, ప్రైవేట్ ఉద్యోగుల సమావేశం ఖమ్మంలో ఈ నెల 17 న జరుగుతుందని, దీనికి మాల ఆత్మీయ సమ్మేళనాల రాష్ట్ర టీమ్ ( తెలంగాణ మాల ఉద్యోగులు ) నాయకులు మరియు ఎమ్మెల్యే గడ్డం వివేక వెంకటస్వామి , కే ఆర్, నాగరాజు ఎమ్మెల్యే , తదితర ఖమ్మం జిల్లా మన ఎమ్మెల్యేలు కూడా హాజరవుతారని మాల ఆత్మీయ సమ్మేళనాల రాష్ట్ర వైస్ చైర్మన్ పల్లా. రాజశేఖర్ , ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం ల ఆదేశాలమేరకు ,ఖమ్మం జిల్లా మాల ఉద్యోగుల బాధ్యులు టీమ్ బాధ్యులు నాయకులు అందరూ కలసి ఈ సందర్భంగా మాల ఉద్యోగులు అన్ని డిపార్ట్మెంట్ల వారీగా ఉద్యోగులు సమావేశాలు ఏర్పాటు చేసుకొని, డిపార్ట్మెంట్స్ వారీగా ఎంతమంది ఉన్నారు ఎంతమంది ఈ మన సమావేశానికి హాజరవుతారు, ఏ విధంగా విజయవంతం చేస్తారు అనే విషయాన్ని చర్చించుకొని ముందుగా సమాచారం అందజేయాలని కోరడం జరిగింది.రెండవ శనివారం వరకు ఈ అన్ని డిపార్ట్మెంట్లు సమావేశాలు జరుపుకొని డిపార్ట్మెంట్ కు ఒక ఐదుగురు బాధ్యుల పేర్లు, ఖమ్మం టీమ్ కు మరియు సత్తుపల్లి నియోజకవర్గం వారు సత్తుపల్లి టీమ్ , కొత్తగూడెం, మణుగూరు, పాల్వంచ, భద్రాచలం లో ఉన్న ఉద్యోగులు , నాయకులు ప్రచారం చేసి వందలది మందినీ కదిలించి 17 న ఖమ్మం లో జరిగే మాల సభ ను విజయవంతం చేయాలని భద్రాచలం నుండి పిలుపునిస్తున్నాం , మరియు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉద్యోగులందరినీ హాజరు పరచాలి. చాలా క్రమశిక్షణ గా ఈ యొక్క మీటింగ్ ని సక్సెస్ చేయవలసినదిగా మనవి. మన మాల జాతి ఐక్యత మరియు మనకు జరుగుతున్న అన్యాయము భవిష్యత్ ప్రణాళికలు ఇవి అన్ని మీరు ఇప్పుడు చూపే శ్రద్ధ పై ఆధారపడి ఉంటాయి.దయచేసి ప్రతి ఒక ఉద్యోగి మీ డిపార్ట్మెంట్ల వారీగా మన ఉద్యోగులను లెక్క తీయవలసినదిగా మనవి. మరియు ఈ ఆత్మీయ సమ్మేళనానికి వారందరిని తప్పనిసరిగా హాజరు కావలసిందిగా కోరుతున్నాము, త్వరలో మన "సన్నాక సమావేశం" జరుగుతుంది బాధ్యులు లేదా సహబాద్యులను ఈ సమావేశానికి పంపించగలరు. ఏ డిపార్ట్మెంటు గైరు హాజరు కావడానికి వీలు లేదు 17 సభను విజయవంతం చేయవలసిందిగా కోరినారు ఈ సమావేశంలో అల్లాడి పౌల్రాజ్ , దామళ్ల సత్యం,దేగల వంశీ,శివ ,పద్మారావు,మనోజ్,కల్యాణ్,కుమార్, భద్రాచలం మాల మహానాడు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతి ఐక్యతకు పునాదులు వేసిన వల్లభాయ్ పటేల్

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



భద్రాచలం నవంబర్ 1 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కొత్తగూడెం:సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా గురువారం ఐ డి ఓ సి కార్యాలయంలో రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు.అనంతరం జాతి ఐక్యతపై అధికారులు మరియు సిబ్బందితో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలంతా బేధాభిప్రాయాలను విడిచిపెట్టి జాతీయ ఐక్యత భావంతో మెలగాలని తెలిపారు. దాస్య శృంఖలాలలో చిక్కుకుని సంక్షోభంలో ఉన్న భారత దేశానికి స్వాతంత్రం కావాలని భగత్ సింగ్ నుంచి మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి గొప్ప నాయకులు ఎన్నో ఉద్యమాలు చేశారని తెలిపారు. రవి అస్తమించని సామ్రాజ్యాన్ని పారదోలిన గొప్ప మహనీయులు భారత్ లో ఉన్నారని చెప్పారు. స్వాతంత్రం ఇచ్చినట్లు బ్రిటిష్ వారు ప్రకటించినప్పటికీ 500 సంస్థానాలకు అధికారాలు ఇవ్వడంతో ఎన్నో సమస్యలుఉత్పన్నమయ్యాయన్నారు. వందలాదిమంది మృత్యువాత పడడంతో ఎంతో చాకచక్యంగా భారత తొలి ఉప ప్రధాని, కేంద్ర హెూం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ వ్యవహరించారన్నారు. సంస్థానాలపై సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని ఉక్కుమనిషిగా సైనిక చర్యలతో జాతి ఐక్యతకు బాటలు వేశారని తెలిపారు. ఆయన చూపిన ఐక్యత మార్గంలో భారత్ నడుస్తూ ప్రపంచ దేశాల సరసన ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఏర్పడిందని అభివర్ణించారు. జాతి నాయకుల పోరాటాలు, ఉద్యమాల కృషితో దేశం పురోభివృద్ధిలో పయనిస్తుందన్నారు. జాతి మొత్తం ఐక్యతతో మెలగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, ఏవో రమాదేవి, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్ మరియు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సరఫరా సౌకర్యం, ఫ్యాన్ వితరణ

**- పిల్లలకు, మహిళలకు ఉపయోగపడే పనులు చేసే అవకాశాన్ని నా అదృష్టంగా భావిస్తా : బీపీ నాయక్**



బోనకల్: నవంబర్ 1 నిజం చెపుతాం మండల కేంద్రంలోని ఓ అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్ ను వితరణగా ఇచ్చిన కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్. గత 20 సంవత్సరాలుగా నడుపుతున్న అంగన్వాడి కేంద్ర నిర్వాహకులు తీవ్ర ఉక్కపోతతో పిల్లలు, ఇక్కడికి వచ్చే గర్భిణీలు, బాలింతలు బాగా ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని బీపీ నాయక్ దృష్టికి తీసుకువెళ్లగా అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సరఫరా ఉందా అని అడిగారు, దీనికి నిర్వాహకులు విద్యుత్ సరఫరా కూడా లేదు చెప్పారు. 48 గంటల్లో మీ అంగన్వాడీ కేంద్రంలో ఫ్యాన్ తిరుగుతుంది అని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారమే రెండు రోజుల వ్యవధిలో ఆ అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సరఫరాతో పాటు, ఫ్యాన్ ను అమర్చి వారికి కానుకగా ఇచ్చారని అంగన్వాడి కేంద్ర నిర్వాహకులు, మహిళలు ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు, సహాయకురాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

**- ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన**



బోనకల్, నవంబర్ 01 : (నిజం చెపుతా%శీ%)అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో దీపావళి పండుగ సందర్భంగా గోవిందపురం ఎల్ గ్రామంలో గురువారం రాత్రి గ్రామపంచాయతీ సెంటరలో మహిళల పై హింస అత్యాచారాలకు పాల్పడుతున్న నరకాసురుల్ని శిక్షించాలని కోరుతూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి జొన్నలగడ్డ సునీత మాట్లాడుతూ. మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చాక దేశంలో మహిళలపై హింస, అత్యాచారాలు , పెరిగాయని ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో బిజెపి పరిపాలించే రాష్ట్రాల్లో అత్యాచారాలు, హింస ,జరుగుతున్నాయని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వంగానీ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు గానీ, చిత్తశుద్ధితో పనిచేయటం లేదని వారన్నారు .సమాజంలో డ్రగ్స్, మత్తుపదార్థాలు, మద్యపానం, ఆదాయ వనరులుగా భావిస్తున్న ప్రభుత్వాలు వాటి నరికట్టడంలో చిత్తశుద్ధి లేదన్నారు. వీటి వల్లనే మహిలలపై అత్యాచారాలు హింస పెరుగుతుందన్నారు. పశ్చిమ బెంగాల్లో విధి నిర్వహణలో ఉన్న ప్రాణాలు పోసే మహిళా డాక్టర్ను అత్యంత పాశవికంగా హింసించి ,అత్యాచారం, చేసి హత్య చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని కోరారు.ఆయా రాష్ట్రాల్లో మత్తు పానీయాలను నియంత్రించాలని వారు డిమాండ్ చేశారు. బెంగాల్లో డాక్టర్ల ఆందోళనకు సంఘీభావం తెలియజేశారు.మరలా ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నల్లమోతు వాణి, షేక్ చాంద్ బి, టి కోటేశ్వరి,జీ లక్ష్మి, డి నాగేంద్ర, డి కోటమ్మ, ఉమ్మనేని ధనలక్ష్మి, చింతలచెరువు కళావతి ఎర్రబోయిన ఉషారాణి ఎర్రబోయిన కళావతి , వెంకట రామమ్మ, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

## గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం విజయవంతం



బోనకల్, నవంబర్ 1. నిజం చెపుతాం: బోనకల్ మండలంలోని చిరునోముల గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు గ్రామంలోని ఆవులకు గేదెలకు ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ సెక్రెటరీ వి.సురేందర్ సహకారంతో పశుసంవర్ధక శాఖ సిబ్బంది మండల పశు వైద్యాధికారి డాక్టర్ వై. అన్వేష్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ నాగేంద్ర కుమార్, రవి కృష్ణ, వెంకటనారాయణ, చిన్నయ్య, గోపాల్ మిత్రులు, ప్రవీణ్, నాగుల మీరా,వాసు, పశు మిత్ర. కృష్ణవేణి,త్రివేణి పాల్గొన్నారు.

## ఓల్డ్ రామంతపూర్ లో సదర్ సమ్మేళనంలో పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 1 ( నిజం చెబుతాం) ఉప్పల్ నియోజకవర్గం ఓల్డ్ రామంతపూర్ లో బిజెపి నాయకులు వల్ల జగన్ యాదవ్ ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం ఏర్పాటు చేశారు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బిజెపి నాయకులు బేతి సుభాష్ రెడ్డి మాజీ శాసనసభ్యులు భగత్ యాదవ్ రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ బిజెపి నాయకులు గడ్డం సాయికిరణ్ పలువురు నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# నేడు బీసీ కమిషన్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటన,సమావేశం

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 01,( నిజం న్యూస్)వెనుకబడిన తరగతుల కులాల అభివృద్ధి, సామాజిక రాజకీయ, ఆర్థిక విశ్లేషణ చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నేతృత్వంలో నవంబర్ 2వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు హనుమకొండ కలెక్టరేట్ లో సమావేశం కానున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి వరంగల్ (వరంగల్, హనుమకొండ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి , మహబూబాబాద్, జనగాం ) జిల్లాల ప్రజలు బి.సి. కమీషన్ చైర్మన్, బృందం సభ్యులకు తమ తమ అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు.బిసి కమిషన్ సభ్యులు జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాల వారు అనగా ఎస్.సి / ఎస్.టి / బి.సి / మైనారిటీ / సంచార జాతుల వారి సామాజిక, రాజకీయ, ఆర్థిక విశ్లేషణ పై ప్రజాబిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని.జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు, ప్రజా ప్రతినిధులు, ఆసక్తికలవారు తమ అభిప్రాయాలను వ్రాత పూర్వకముగా బి.సి. కమీషన్ బృందంవారికిఅందజేయవచ్చును. అభ్యర్ధనతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన పార్మాట్ ను పూరించి (6) సెట్లను హనుమకొండ కలెక్టరేట్ లో బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులకు తమ తమ అభిప్రాయాలనుతెలియజేయవచ్చు అని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# టీయూడబ్ల్యూజే హెచ్ 143, ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటి స్థలాలలికై దరఖాస్తుల ఆహ్వానం

**- టియుడబ్ల్యూజె హెచ్-143 జిల్లా ఉపాధ్యక్షుడు జి.వినోద్ రెడ్డి...**



తొర్రూరు నవంబర్ 01(నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనము నందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్143 ఆధ్వర్యంలో నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మరియు ఇంటి స్థలాలను కేటాయించడం కోసమై దరఖాస్తులను స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా 143 యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గజ్జల వినోద్ రెడ్డి,యూనియన్ సీనియర్ నాయకులు ఇమ్మడి రాంబాబులు సంయుక్తంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పలు పత్రికలలో పనిచేసే విలేకరులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను,ఇంటి స్థలాలను ఇచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం ఒక శుభ అంశముగా భావించాలని అన్నారు.అర్హత గల నిరుపేద జర్నలిస్టులు అప్లికేషన్ ఫామ్ తో పాటు అర్జీ దారి ఆధార్ కార్డు,ఫుడ్ సెక్యూరిటీ కార్డు,అక్రిడేషన్ కార్డు, లేదా సంబంధిత పత్రిక వారు జారీచేసిన ఐడి కార్డ్,ఒక పాస్ ఫోటోను జతపరచాలని అన్నారు. నోట్: జతపరచిన ఫామ్ ను ఆంధ్రప్రభ రిపోర్టర్ ఇమ్మడి రాంబాబు కు ఇవ్వాలని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అర్జీలో భాగంగా నేడు తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో ఏవి న్యూస్ రిపోర్టర్,మహమ్మద్ అమీర్, నిజం న్యూస్ రిపోర్టర్ వెల్తురు పూర్ణచందర్, అరుణ ప్రభ రిపోర్టర్, పెందోటి కిషన్, ఫోకస్ న్యూస్ రిపోర్టర్,యశ్వంత్, పయనించే సూర్యుడు రిపోర్టర్ శ్రీరామ్ నవీన్,మహానగరంలో న్యూస్ రిపోర్టర్,నాల్లం శ్రీనివాస్ లు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు జి.వినోద్ రెడ్డికి పలు పత్రికలలో పనిచేసే విలేకరులు వారి వారి దరఖాస్తులను అందించడం జరిగింది.

# నా బిడ్డను కాపాడండి.. అంటూ ఓ తల్లి ఆవేదన



నర్సంపేట టౌన్ రిపోర్టర్ నవంబర్ 1(నిజం చెపుతాం న్యూస్ ) ఓ తల్లి..... నా బిడ్డను బ్రతికించండి అంటూ వేడుకుంటుంది..... వైద్యం చేయించడానికి ఆ కుటుంబం తల్లడిల్లుతోంది. ప్రభుత్వమో, దాతలో తమను ఆదుకోవాలని ఆవేదనతో వేడుకొంటుంది ఆ కుటుంబం. వివరాల్లోకి వెళితే... మహబుబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కేంద్రానికి చెందిన బాల్య స్వప్న,శ్రీకాంత్ దంపతుల పాప షైనీ 11 నెలల పాప తరచుగా అనారోగ్యం పాలవుతున్న పాపను ఆసుపత్రిలో చూపించగా ఆ పాప గుండెకు రంధ్రం ఏర్పడిందని.. తక్షణమే శస్త్రచికిత్స చేయకపోతే ప్రాణానికే ముప్పు అని వైద్యులు చెప్పారు. దీంతో తల్లిదండ్రులు నిశ్చేష్టులయ్యారు. కూలి పనిచేస్తేనే పూట గడిచేదని, అలాంటిది రెండున్నర లక్షల ఖర్చు అవుతాయని చిన్నారి శస్త్రచికిత్సకు అవసరమైన డబ్బు ఎక్కడి నుంచి తీసుకురావాలని విలపిస్తున్నారు. దాతలు సాయం చేసి ఆదుకోవాలని ఆ కుటుంబం కోరుతున్నారు. ఇండియన్ బ్యాంక్ అకౌంట్ నెంబర్: 846065206, ఐఎఫ్ఎస్సి కోడ్:ఐడిఐబి 000కె084, ఫోన్ పే 9949993216, 8499083216 నెంబర్ కు సాయం చేసే వారు సంప్రదించాలన్నారు.

# గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ప్రోగ్రాంను ప్రారంభించిన డిపో మేనేజర్ పద్మావతి



తొర్రూర్ నవంబర్ 01(నిజం న్యూస్) టి ఎస్ ఆర్టీసీ తొర్రూర్ డిపోలో పనిచేస్తున్న డ్రైవర్లు కండక్టర్లు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులు ఆరోగ్య పరిరక్షణ కోసం శుక్రవారం నిష్ణాతులైన డాక్టర్ల పర్యవేక్షణలో గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ స్పాస్ ప్రోగ్రాం ను టిఎస్ఆర్టిసి తొర్రూర్ డిపో ఆవరణలో డిపో మేనేజర్ వి పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఎస్ఆర్టిసి తొర్రూర్ డిపోలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి తమ భార్యాభర్తలను తీసుకొని వచ్చి వివిధ రకాల టెస్టులను చేయించుకొని మీ ఆరోగ్యాన్ని మీ జీవిత భాగస్వామిల ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న డ్రైవర్లు కండక్టర్లు, సిబ్బంది తదితరులను కోరారు. ఈ కార్యక్రమలో ఎం ఎఫ్ విజయ్ కుమార్, ఏ ఎం ఎఫ్ సమద్,ఎటిఐ రజిత, ఎల్ హెచ్ గోపాలరెడ్డి హెల్త్ వాలంటీర్లు ఎం, సతీష్, ఉమా, %ూ%మ ఏ డి సిలు మెకానిక్ లు శ్రామిక్ లు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మారబోయిన రాములు యాదవ్

**- నియామక పత్రాన్ని ఇస్తున్న డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ నవంబర్ 1(నిజం చెపుతాం న్యూస్ )వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన మారబోయిన రాములు యాదవ్ ను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ రాములు యాదవ్ ను ప్రకటిస్తు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ కులగణన కోసం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పోరాట ఫలితమే బీసీ కుల గణన రిజర్వేషన్ల పెంపు కోసం జీవో నెంబర్ 18 ని సాధించడం అభినందనీయమని అన్నారు. ఇప్పటికైనా బీసీ కులగణనలో భాగంగా వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గంలోని బీసీ నాయకులు పార్టీలకతీతంగా మన హక్కులను సాధించు కోవడానికి దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ కులాలను ఏకం చేస్తున్న బీసీ ల రథసారధి జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెంట కలిసి నడవడానికి ముందుకు రావాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మారబోయిన రాములు మాట్లాడుతూ... బీసీ కులాలకు చెందిన వారిని ఒక్క తాటి పైకి తీసుకు రావాలని అహర్నిశలు కృషి చేస్తున్న జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి బీసీ ఉద్యమంలో జిల్లా వ్యాప్తంగా బీసీ ల బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ నా ఎన్నికకు సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి నందగిరి రజనీకాంత్ అడ్వకేట్, నర్సంపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి కోడి అశోక్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు శివరాత్రి ఎల్లస్వామి, ఓర్సు శేఖర్ లు పాల్గొన్నారు.



# చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీలో ఉపాధ్యక్షురాలుగా చెన్నూరు విజయలక్ష్మి కి స్థానం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 1,( నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్రం చేనేత ఐక్యవేదిక లో అవకాశం కల్పించి ఉపాధ్యక్షురాలుగా నియామక ఉత్తర్వులు ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి జి, తార కి, హృదయపూర్వక ధన్యవాదాలుతెలియజేస్తున్నాం, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్ తక్కువ టైంలో ఎక్కువ నమ్మకం ఉంచి నాపై నాకు ఈ అవకాశం కల్పించినందుకుమార్కండేయ వారసురాలుగా పద్మశాలి బిడ్డగా, బీసీ బిడ్డగా మన తెలంగాణ రాష్ట్రానికి మహబూబాబాద్ జిల్లాకు మన పద్మశాలి బిడ్డలకు నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసు కొంటున్నాను. రాష్ట్ర అధ్యక్షుల వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సర్ మీ నమ్మకాన్ని కాపాడుకుంటూ ముందుకు వెళతానని నా వంతు కృషి నేను చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని చెన్నూరి విజయలక్ష్మి తెలిపారు.

# కుటుంబ సర్వేలో ఎన్యుమరెటర్ బ్లాకులను ఏర్పాటు చేసుకొని జాబితాను సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 01 (నిజం చెపుతాం)శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, గణాంక అధికారులతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ నవంబర్ 6 నుండి ప్రారంభమయ్యే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళికలు పకడ్బందీగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.2011 జనాభా లెక్కల సమయంలో రూపొందించిన ఎన్యూమరేటర్ బ్లాక్ ల ఆధారంగా ప్రస్తుతం పెరిగిన కుటుంబాలతో కొత్త ఎన్యూమరెటర్ బ్లాక్ లను సిద్ధం చేసుకొని అందుకు అనుగుణంగా ఒక నిర్దిష్ట మ్యాప్ తయారు చేసుకోవాలని సూచించారు.మధ్యాహ్నం వరకు ఎన్యుమరేటర్ బ్లాక్ లు సిద్ధం చేసుకొని అందులో ఉన్న కుటుంబాల జాబితా తయారు చేసుకోవాలని,సూచించారు.నవంబర్ 4 లోపు కుటుంబాల జాబితా సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రతి కొత్త ఎన్యూమరేటర్ బ్లాక్ కు ఒక ఏన్యూమరెటర్ ను ఎంపిక చేసి జాబితా పంపాలని ఆదేశించారు. సర్వేకు అవసరమైన అన్ని మెటెరిలియల్ క్షేత్రస్థాయికి పంపించడం జరిగిందన్నారు.నేటి నుండి కుటుంబాల జాబితా రూపొందించాలని సూచించారు. సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్యుమరెటర్ల పనితీరును పర్యవేక్షిస్తూ అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్,అదనపు కలెక్టర్ రెవిన్యూ జి వెంకటేశ్వర్లు,సిపిఓ భూపాల్ రెడ్డి,మండల ప్రత్యేక అధికారులు,ఎమ్మార్వోలు ఎంపీడీవోలు,గణాంక అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**- ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యుల వేదన.**



ఏటూరునాగారం(రామన్నగూడెం) నవంబర్1 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మండల కేంద్రంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన చెన్నూరి మల్లయ్య అనే రైతు అప్పుల బాధతో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.వివరాళ్లలోకి వెళ్తే మల్లయ్య అనే రైతుకు తనకున్న ఉన్న వ్యవసాయ భూముల్లో జీవనోపాధిగా మిర్చి పంటనుసాగుచేస్తున్నాడు.రెండు సంవత్సరాలుగా పంట పండక నష్టం రావడంతో,బిడ్డ పెళ్లి చేసిన అప్పులు తీరక,వ్యవసాయం కోసం చేసిన అప్పులకు కనీస పంట పండక పోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలనే దీర్ఘకాల ఆలోచనతో కృంగిపోయాడు,మనో వేదనతో అక్టోబర్ 25 వ తేదీన పంట పొలం దగ్గర గడ్డి మందు తాగి ఇంటికి వచ్చి ఇంటి ముందు గేటు దగ్గర పడిపోయి ఉన్న అతన్ని భార్య చూసి చుట్టూ పక్కన వాళ్లకు చెప్పడంతో అప్పటికే అపస్మారక స్థితిలో పడి ఉన్న అతన్ని స్థానికుల సహాయం తో హుటాహుటిన ఏటూరునాగారం ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం వైద్యులు పట్టణ కేంద్రంలోని ఆసుపత్రికి తీసికెళ్లామని సూచించడంతో చికిత్స పొందుతూ అక్టోబర్30 న మృతి చెందాడు.పంట నష్టం, అప్పుల బాధతో ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలనివేడుకుంటున్నారు.మృతునికి భార్య,ఇద్దరు కూతుర్లు,కుమారుడు ఉన్నారు.

# హరిపరాల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి



తొర్రూరు నవంబర్ 01(నిజం న్యూస్) మం)డలంలోని స్థానిక హరిపిరాలా లో గల ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాల విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు, పాఠశాలలోని విద్యార్థులను వారి సామర్థ్యాల విద్యార్థులను అడిగి తెలుసుకు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు అదేవిధంగా ఒక పాఠ్యాంశాన్ని బోధించి ఉపాధ్యాయులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో స్థానిక హరిపిరాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు సిఆర్పి ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



పెద్దమందడి మండల రిపోర్టర్ నవంబర్ 1 (నిజం చెపుతాం) జంగమయపల్లీ గ్రామానికి చెందిన చాకలి రాములు అనారోగ్యం కారణంగా మృతి చెందడం జరిగింది.ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ నాయకులు వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించి అంత్యక్రియల నిమిత్తం గౌరవ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గారి సహకారంతో ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు బీ ఆర్ ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జంగమాయపల్లి, బలిజపల్లీ గ్రామాల పార్టీ అధ్యక్షులు వీరపాగా సత్యం, సంజీవరెడ్డి మరియు ఇరు గ్రామాల మాజీ ఉప సర్పంచ్ లు శ్రీనివాస్, గట్టు నాగేష్ పార్టీ నాయకులు సుంకర యాదగిరి, రాజు, సిద్ది రాములు గట్టు భాస్కర్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 01 (నిజం చెపుతాం) గద్వాల అభివృద్ధికై పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన.జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ..హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ని నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవితో కలిసి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య మర్యాద పూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం వారు సిఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడుతూ చీకట్లను చేధిస్తూ..గద్వాల మార్పును ఆశిస్తూ.. వెలిగిన దీపం జన జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని ఆశిస్తూ.. గడిచిన పదేళ్లలో విధ్వంసపు పాలనలో ఉన్న చీకట్లు తొలగి.రాష్ట్రంలో ప్రజాపాలనలో గద్వాల నియోజకవర్గ అభివృద్ధికై సంక్షేమం, అభివృద్ధితో తెలంగాణలో వెలుగులు విరజిమ్మేల కృషి చేయాలని సిఎం ను సరితమ్మ కోరారు..వీరితో పాటు రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క,అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ తదితరులు ఉన్నారు...

# బీసీ కమిషన్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 01 (నిజం చెపుతాం)వెనుకబడిన తరగతుల కులాల అభివృద్ధి,సామాజిక రాజకీయ, ఆర్థిక విశ్లేషణ చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ నేతృత్వంలో నవంబర్ 8వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం కానున్నట్లు జిల్లా కలెక్టర్ నెడొక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా (మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట, గద్వాల) జిల్లా ప్రజలు బి.సి. కమీషన్ చైర్మన్,బృందం సభ్యులకు నమోదిత లేదా నమోదు కానీ అసోషియేషన్లు,సంఘాల ప్రతినిధులు వారికి అవసరమైన రిజర్వేషన్ దామాషాను, వాదనలను,ఆక్షేపణలు లేదా సలహాలు,అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు.బి.సి లకు స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్లు, దామాశాను క్షేత్రస్థాయిలో ఆయా సంఘాల నుండి స్వయంగా తెలుసుకునేందుకు బి. సి కమిషన్ బృందం అక్టోబర్,28 నుండి నవంబర్ 13 వరకు రాష్ట్రంలోని ఆయా ఉమ్మడి జిల్లాలలో పర్యటించి సమాచారం సేకరిస్తుందనీ అందులో భాగంగా నవంబర్ 8న మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటిస్తున్నట్లు తెలిపారు.వనపర్తి జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు, ప్రజా ప్రతినిధులు, ఆసక్తికలవారు తమ అభిప్రాయాలను వ్రాత పూర్వకముగా బి.సి. కమీషన్ బృందానికి అందజేయవచ్చును. అభ్యర్ధనతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన పార్మాట్ ను పూరించి (6) సెట్లను మహబూబ్ నగర్ కలెక్టరేట్ లో బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులకు తమ తమ అభిప్రాయాలను,తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# కాలభైరవ ఆలయంలో అశ్వయుజ మాస అమావాస్య విశేష పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 1( నిజం చెబుతాం ) ఉప్పల్ భగయత్ హెచ్ఎండిఏ లేఅవుట్ నందు స్వయంభు గా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో అశ్వయుజ మాస అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు, కాలభైరవ స్వామి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు, ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలతో ఆశీర్వదించారు అనంతరం ఆలయ కమిటీ ఎమ్మెల్యే కు సన్మానం చేశారు, 10 గంటల నుండి అశ్వయుజ మాస కాలభైరవ స్వామి హోమాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది అనంతరం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి సుభాష్ రెడ్డి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ,

# ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయండి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 1 ( నిజం చెబుతాం )కుల గణనతో బలహీన వర్గాలకు న్యాయం,అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు,బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధి నా బాధ్యత,రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు,వక్ఫ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి,దళితుల అసైండ్ భూములపై ఓ నిర్ణయం తీసుకోవాలి,ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయండి,టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్,బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం నాడు బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,స్థానిక మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల గణన ద్వారా ఈ రాష్ట్రంలోని బలహీన వర్గాల ప్రజలను విద్యా, ఉద్యోగ రంగాలతో పాటుగా రాజకీయంగా వారికి జనాభా దామాషా ప్రకారం రావాల్సిన వాటా దక్కుతుందని అన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన పది నెలల కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మాది చేతల ప్రభుత్వమని అందుకే అర్హులైన ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కార్యక్రమం మొదలు పెట్టామని అన్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నామని తెలిపారు.వక్ఫ్ భూమి సమస్యకు పరిష్కారం చూపండి. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు పదివేల కుటుంబాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన వక్ఫ్ భూమి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. అదే విధంగా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో దళిత కుటుంబాలకు చెందిన భూములను అభివృద్ధి చేసి



వారికి న్యాయం చేయాలని కోరారు స్పందించిన మంత్రి త్వరలోనే న్యాయపరమైన అంశాలపై చర్చించి వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ... మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ మలిపెద్ద శరత్ చంద్రారెడ్డి,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయం లో అశ్వయుజమాస విశేష పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 1( నిజం చెబుతాం )ఉప్పల్ లో శ్రీ శివ శంకర మహమ్మాయి దేవాలయంలో శుక్ర వారం రోజున ఆశ్వయుజ మాస అమావాస్య సందర్భంగా 11:00 లకు కుంకుమార్చన శ్రీ మహామాయి దేవి ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి, మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో బిజెపి నాయకులు బేతి సుభాష్ రెడ్డి, షామీర్పేట్ ధర్మారెడ్డి, మరనేని ఫణిందర్ ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పాజీ బలవంత చారి పలువురు నాయకులు కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపడతామని కెటిఅర్ ప్రతిజ్ఞ

జూబ్లీహిల్స్ నవంబర్ 01 నిజం చెపుతా%శీ% ప్రతినిధి పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్త పాదయాత్ర కెటిఅర్ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు శాపంకాంగ్రెస్ పార్టీ పాలన ఫ్రమ్ ఢిల్లీ, టూ ఢిల్లీ, ఫర్ డీల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా కాంగ్రెస్ పాలనలో జరిగిన పతనం నుంచి తెలంగాన కోలుకోవడం అసాధ్యం ప్రజల పక్షాన కోట్లాడడమే ప్రస్తుత భాధ్యత బిఅర్ ఎస్ తిరిగి అధికారంలోకి రావాడం ఖాయం పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున కచ్చితంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయి పాదయాత్రను నిర్వహిస్తానని తెలిపారు కెసిఅర్ గారు సంపూరణం అరోగ్యంతో ఉన్నారు. పార్టీకీ మార్గదర్శనం చేస్తున్నారుపార్టీ నేతలపై వేధింపులు అక్రమ కేసులు పెడుతున్న పోలీసులపై కఠిన చర్యలు రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి సోషల్ మీడియా వారియర్లు అద్భుతంగా పనిచేస్తున్నారు పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రను నిర్వహిస్తానని భాతర రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఅర్ తెలిపారు దీపావళిరోజు నెటిజన్లతో జరిగిన సామాజిక మాధ్యమం ఎక్స్ సంభాషణ ఎక్స్ కెటిఅర్ లో ఈ మేరకు కెటిఅర్ తెలిపారు పలువరు ప్రత్యేకంగా ఈ అంశంలో కెటిఅర్ అభిప్రాయాన్ని కోరారు దేశంలోని అనేక పార్టీల నేతలు ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడంతోపాటు పార్టీలను బలోపేతం చేసేందుకు పార్టీ అద్యక్షులు పాదయాత్రలు చేస్తున్నారు మీరేప్పుడు చేస్తారని అడిగారు దీనికి స్పందించిన కెటిఅర్



ఖచ్చితంగా తన పాదయాత్ర ఉంటుందని వెల్లడించారు దాదాపు గంటన్నపాటు సాగిన ఈ సంభాషణలో కెటిఅర్ అనేక అంశాలపై తన అభిప్రాయాలను ప్రజలతో పంచుకున్నారు..తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పాలన ఒక శాపంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ఉద్దేశాలు ఏమాత్రం లేవు నాలుగు సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం పోవడం ఖాయమని అయితే కొత్త ప్రభుత్వానికి ఈ ప్రభుత్వం చేసిన నష్టం నుంచి తెరుకొని ముందుకు తీసుకుపోవడం అతిపెద్ద సవాలుగా మారుతుందని కేటీఆర్ అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక ప్రగతి పూర్తిగా పతనం అయిందన్నారు అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం వెనక్కి పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్ష బాధ్యతలు నిర్వహించడం పైన ప్రధానంగా దృష్టి సారించామని తెలిపిన కేటీఆర్ ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుతో పాటు తీసుకున్న నిర్ణయాలలో పారదర్శకత పైన ప్రజల తరపున కొట్లాడుతామన్నారు పార్టీ మారిన 10 మంది అసెంబ్లీ స్థానాలు ఉప ఎన్నికలు తప్పకుండా వస్తాయన్నారు ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశం బిజెపి చేస్తున్న మరొక జుమ్లా అయి ఉంటుందని అయితే వారు తీసుకువచ్చే చట్టం ఎలాంటిదో చూడాల్సిన అవసరం ఉందన్నారు తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం ఇది అసాధ్యం అని తెలిపారు గ్రూప్ వన్ అభ్యర్థుల తన పూర్తి మద్దతు ఉంటుందన్న కెటిఅర్ పార్టీ తరపున వారికి అండగా ఉంటామన్నారు యువతకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపైన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి తీసుకువస్తాం.

# తిరుపతి తిరుమల దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు నన్నూరి నర్సిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన గడ్డం రవికుమార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ నవంబర్ 1(నిజం చెబుతాం ) తిరుపతి తిరుమల దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులుగా నియమితులైన నన్నూరి నర్సిరెడ్డి ని శుక్రవారం వారి నివాసంలో కలిసి శాలువాతో రాష్ట్ర యువ కాపు నాడు వైస్ ప్రెసిడెంట్ గడ్డం రవి కుమార్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ పాలకమండలి లో నన్నూరి నర్సిరెడ్డి కి అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం నుంచి వచ్చే ప్రతినిధుల సిఫార్సులను పరిగణనలో తీసుకొని దర్శనానికి అనుమతిచ్చేలా పాలకమండలి పాలకమండలిలో మాట్లాడాలని సూచించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుడైన నన్నూరి నర్సిరెడ్డి పాలక మండలి సభ్యులుగా కొనసాగుతూ పదవికి సరైన న్యాయం చేస్తారని గడ్డం రవికుమార్ ఆకాంక్షించారు.

# స్కాలర్షిప్ విడుదల అయ్యేవరకు ఏఐఎస్ఎఫ్ పోరాటాలు ఆగవు

షాద్ నగర్ (నిజం చెపుతాం) నవంబర్ 1 ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఏఐఎస్ఎఫ్ షాద్నగర్ ఇంచార్జ్ ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం షాద్నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదువుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ రూ. 8 వేల కోట్ల పైగా ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో 13లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థుల స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేస్తామని చెప్పిన మాట తప్పారని అయన ఎమ్మెల్యేకు విన్నపించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ షాద్నగర్ అధ్యక్షులు నరేష్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు



# షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఆర్డీవో ఎన్ ఆర్ సరిత



షాద్ నగర్ (నిజం చెపుతాం)నవంబర్ 1షాద్ నగర్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో) గా నూతనంగా బదిలీపై ఇక్కడికి వచ్చిన ఎన్ఆర్ సరిత స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూల మొక్కను బహుకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సేవలు రెవిన్యూ పరంగా అందించాలని సూచించారు. పేద రైతులు ఎంతోమంది కార్యాలయానికి పనివేళల్లో వస్తూ ఉంటారని వారికి ఎలాంటి అసౌకర్యం కల్పించకుండా ప్రభుత్వ పనులు చేసి పెట్టాలని ఈ సందర్భంగా ఎన్టీఆర్ సరితకు ఎమ్మెల్యే శంకర్ సూచించారు. విది నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ప్రజలకు తలెత్తకుండా తన వంతు కృషి చేస్తానని ఎన్నో సరిత పేర్కొన్నారు..

# ఉక్కు మహిళ ఇందిరా గాంధీ 40వ వర్ధంతి



జూబ్లీహిల్స్ నవంబర్ 01 నిజం చెపుతా%శీ% ప్రతినిధి ఇందిరా గాంధీ అక్టోబర్ 31 నా 40వ వర్ధంతి సందర్భంగా ఆమెకు నివాళులు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 40వ వర్ధంతి సందర్భంగా రహమత్ నగర్ డివిజన్లోని ఎస్పీఆర్హిల్స్లోని ఆమె విగ్రహానికి కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిఎన్ రెడ్డి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం 20 అంశాల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన దార్శనికత కలిగిన నాయకురాలు ఇందిరాగాంధీ అని కొనియాడారు బ్యాంకులను జాతీయం చేయడం పేదలకు బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురావడంపై ప్రశంసించారు ఆమె అమరులైన ఈ రోజున ఆమె చూపిన బాటలో నడుస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం అని ఇందిరాగాంధీ అడుగుజాడల్లో నడుస్తామని రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనం

**- ఆదిభట్లలో జరిగే 1ప్లీ న నవంబర్ 3తారీకున జరిగే సభను విజయవంతం చేద్దాం**

షాద్ నగర్ నిజం చెపుతాం నవంబర్ 1 బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీల రాజ్య స్థాపన కోసం ఈ తెలంగాణ రాష్ట్రంలో పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ విశారదన్ మహారాజ్ నాయకత్వంలో ఈ తెలంగాణ రాష్ట్ర కేంద్రంగా గత సంవత్సరము పురుడు పోసుకుంది పార్టీ ప్రారంభించి సంవత్సరమైన సందర్భంగా పార్టీ మొదటి ప్లీనరీ ఏర్పాటు చేస్తు ఈ తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల మంది బీసీ ఎస్సీ ఎస్టీల హక్కుల కోసం ఐదు గ్యారంటీలను రూపొందించడం జరిగింది. ఈ పాలక ప్రభుత్వానికి ఈ ఐదు గ్యారంటీలు అమలు చేసే ధైర్యం ఉందా అని ధర్మ సమాజ్ పార్టీ ప్రశ్నిస్తుంది తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల మందికి రాజ్యాధికారం ద్వారానే వాళ్లకు అందుకోసం పార్టీ నిర్వహించే ఈ కార్యకర్తల మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాఘవేందర్ ముదిరాజ్,రాష్ట్ర నాయకులు మంచాల బిక్షపతి జిల్లా కన్వీనర్ గంట్లవెల్లి రాకేష్ కో కన్వీనర్లు హా హమ్మద్ పాషా నరసింహ లాలయ్య ముదిరాజ్ జిల్లా నాయకులు చిల్కమర్రి రాజు పెంటయ్య మీడియా ఇంచార్జ్ నరేష

# మంత్రి సీతక్కను కలిసిన భీమ్ భరత్



చేవెళ్ల, నవంబర్ 01 (నిజం చెపుతాం న్యూస్) : రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను శుక్రవారం మహాత్మ జ్యోతిబా పూలే ప్రజా భవన్ లోని ఆమె కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ కాంగ్రెస్ నాయకులతో మర్యాద పూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సన్మానించారు. అనంతరం వారితో పలు అంశాలపై చర్చించారు. ఈ క్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, మొయినాబాద్ మండల అధ్యక్షులు మాణెయ్య, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు భిక్షపతి తదితరులు ఉన్నారు.

# వైద్యుడి ఇంట్లో భారీగా డ్రగ్స్ పట్టివేత



శేరిలింగంపల్లి, నవంబర్ 01 ( నిజం చెపుతాం ) : - చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుల్మోహార్ పార్క్ లోని ఓ వైద్యుడి ఇంట్లో డ్రగ్స్ పార్టీకి ప్లాన్ చేసిన నిందితులు. పక్క సమాచారంతో ఆ ఇంటి పై దాడులు జరిపిన చందానగర్ పోలీసులు. రాజస్థాన్ నుండి డ్రగ్స్ తెచ్చి నగరంలో విక్రయిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు. ఘటన స్థలంలో 18 లక్షల విలువ చేసే 150 గ్రాముల %వీణహీూ% డ్రగ్స్ ను సీజ్ చేసిన పోలీసులు. ఈ కేసులో ఒకరిని అదుపులోకి తీసుకోగా మరో ఐదుగురు పరారీలో ఉన్నట్లు సమాచారం.

# శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హెూమ్ (నిక్మా హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్) ఆస్పత్రిను సీజ్ చేయాలి

**- జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ ఆస్పత్రిలపై రైడింగ్ చేయాలి**

**- ఆరోగ్యశాఖ నియమా నిబంధనల లకు విరుద్ధంగా నడుపుతున్న ఆసుపత్రి లను సీజ్ చేయాలి**

**- హాస్పిటల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**- శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హెూమ్ ను వారం రోజులలో సీజ్ చేయకపోతే వందల మందితోని హాస్పిటల్ ఎదురుగా ధర్నా చేపడుతాం అని హెచ్చరిక**

**- బోడ రమేష్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్**

మహబూబాబాద్ బ్యూరో,(నిజం చెపుతాం) జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ ఉత్సల్ టోపో గారిని కలిసి వినతి పత్రం అందించిన తరువాత జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హెూమ్ నిక్మ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ హాస్పిటల్ లో కడుపు నొప్పి వస్తే పది నిమిషాల వ్యవధిలోనే వివిధ రకాల టెస్టులు చేస్తే సంబంధించిన మందులు రాసి వాటికి అయ్యే ఖర్చు కంటే అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. వాటికి సంబంధించిన వివరణలతో కూడిన బిల్లు రిసిప్ట్ అడుగుతే హాస్పిటల్ యాజమాన్యం మరియు హాస్పిటల్ సిబ్బంది దౌర్జన్యంగా దాడులకు పాల్పడుతున్నారు. అని కలెక్టర్కు వివరించడం జరిగింది. ఈ విషయంలో ఆ హాస్పిటల్ ను వారం రోజుల వ్యవధిలో విచారణ చేపట్టి ఆ హాస్పిటల్ ను సీజ్ చేయాలని కోరారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గల్లికో కిరాణా షాపులు లాగా గల్లీకో ప్రైవేట్ హాస్పిటల్స్ లను ఏర్పాటు చేసుకొని ఆరోగ్యశాఖ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారు కొన్ని హాస్పిటల్స్ లలో అర్హత లేని డాక్టర్లు ఉండి పర్మిషన్లు లేని హాస్పిటల్స్ లను నడిపిస్తున్నారు పార్కింగ్ ఉండవు లెట్రిన్స్ బాత్రూమ్స్ మౌలిక సదుపాయాలు ఉండవు సరైన మిషనరీలు ఉండవు కానీ 1000లలో



డబ్బులు దండుకుంటారు వాటి పైన కూడా విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు ఈ మానుకోట గిరిజన జిల్లాలో ఊర్లలో ఉన్నటువంటి ప్రజలు ప్రతిరోజు కూలి చేసి రక్తాన్ని చెమటోడిస్తే వచ్చే 300 రూపాయలతో జీవనాన్ని కొనసాగిస్తున్నారు కానీ కర్మ కాలీ ఏదైనా ఒక రోగం వస్తే ప్రాణం కంటే ఎక్కువ అని భావించి అదే ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే వివిధ రకాల టెస్టుల తోటి అర్థం కాని భాషలలో సంబంధం లేని మందులు రాసి వేలలో డబ్బులు దండుకుంటున్నారు ఇంత చేసి కనీసం జీఎస్టీ బిల్లులు కూడా ఇవ్వరు ఎవరైనా అడిగితే వారిపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారు జిల్లా కలెక్టర్ గారు వాటిపై విచారణ చేపట్టి ఆరోగ్యశాఖ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న హాస్పిటల్ లను సీజ్ చేసి వాటి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు లేనియెడల వారం రోజులలో వందల మందితోని ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్ జిల్లా కార్యదర్శి బిక్షం నాయక్ టౌన్ ప్రెసిడెంట్ హతి రామ్ నాయక్ జిల్లా యువజన అధ్యక్షుడు ధరావత్ రమేష్ నాయక్ మండల కార్యదర్శి సాయి నాయక్ తదితరులు పాల్గొన్నారు